
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 | సంచిక: 147 | హైదరాబాద్ | బుధవారం | 07 -02 - 2024 | పేజీలు: 8 | రూ.4/-




## మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై

# సింగపూర్ కంపెనీ ఆసక్తి..

**- సీఎం రేవంత్‌కు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్**





**తెలంగాణ వీణ/హైదరాబాద్:** మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రపంచవ్యాప్తంగా పేరొందిన కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. మంగళవారం సచివాలయంలో పలు కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఇటీవల లండన్, దుబాయి పర్యటనల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి అక్కడి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులను పరిశీలించారు. దుబాయిలోని పలు విదేశీ కంపెనీలు, డిజైన్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు, కన్సల్టెన్సీ నిపుణులతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తదుపరి సంప్రదింపుల్లో భాగంగా హైదరాబాద్ అర్బన్ డెవెలప్‌మెంట్ అథారిటీ, మూసీ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు వివిధ కంపెనీలతో చర్చలు జరుపుతున్నారు.ఇందులో భాగంగా సింగపూర్‌కు చెందిన మెయిన్‌హార్డ్ట్‌కంపెనీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. వివిధ దేశాల్లో తాము చేపట్టిన ప్రాజెక్టు డిజైన్లతో పాటు హైదరాబాద్‌లోని మూసీ డెవెలప్మెంట్‌కు అనుసరించాల్సిన ప్రాజెక్టుల నమూనాలపై పవర్ పాయింట్ ప్రజంటెషన్ ఇచ్చారు. హైదరాబాద్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నమూనాలు రూపొందించాలని రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు, సిటీ చుట్టూ రాబోయే రైలు మార్గాల విస్తరణతో రాబోయే రోజుల్లో హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయని అన్నారు. వాటికి అనుగుణంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్‌మెంట్ నమూనాలు రూపొందించాలని సూచించారు. మెయిన్ హార్ట్ గ్రూప్ సీఈవో ఒమర్ షహజాద్, సురేష్ చంద్ర తో పాటు ప్రతినిధి బృందం సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

## 60 గ్రూప్ 1 లో మరో పోస్టుల పెంపు

**గ్రూప్ వన్ పోస్టుల భర్తీకి ప్రభుత్వ ఆదేశాల జారీ**

**కొత్తగా 60 పోస్టులు పెంచిన తెలంగాణ ప్రభుత్వం**

**563కు చేరిన గ్రూప్ వన్ పోస్టుల సంఖ్య**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం... నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది! గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఆదేశాలు జారీ చేయడంతో పాటు పోస్టులను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకున్నది. గ్రూప్-1లో మరో 60 పోస్టులను పెంచుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం 503 పోస్టులకు తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వల్ల ఆ నోటిఫికేషన్ రద్దయింది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం పోస్టుల భర్తీకి ఆదేశాలు జారీ చేసింది. రేవంత్ ప్రభుత్వం 60 పోస్టులు పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో గ్రూప్-1 పోస్టుల సంఖ్య 563కి చేరాయి.2022 ఏప్రిల్‌లో 503 పోస్టులకు టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ సమయంలో 3,50,000 మంది దరఖాస్తు చేసుకున్నారు. 2022 అక్టోబర్‌లో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించగా... 2,80,000 మంది హాజరయ్యారు. ప్రిలిమ్స్ ఫలితాలు విడుదలైనా... పేపర్ లీకేజీ కారణంగా ఆ పరీక్ష రద్దయింది. దీంతో 2023 జూన్‌లో మళ్లీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. పరీక్షల నిర్వహణలోని లోపాల నేపథ్యంలో పరీక్షలను రద్దు చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ఇంకోవైపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్.. సుప్రీం కోర్టును ఆశ్రయించింది. కోర్టులో ఇంత వరకు వాదనలు జరగలేదు.

## కుక్క బిస్కట్ వివాదంపై

# రాహుల్ గాంధీ వివరణ

**తాను కుక్కకు బిస్కట్ తినిపించాలని భావించానన్న రాహుల్ గాంధీ**

**తన చేతితో ఇస్తే తినకపోవడంతో, కార్యకర్త అయిన కుక్క యజమానికి తినిపించమని ఇచ్చినట్లు వెల్లడి**

**ఇందులో వివాదం ఎక్కడ ఉందో అర్థం కావడం లేదన్న కాంగ్రెస్ అగ్రనాయకుడు**




2లో.

## నేడు ఢిల్లీకి వెళుతున్న చంద్రబాబు..

**- బీజేపీ పెద్దలతో భేటీ**



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఏపీ రాజకీయాల్లో సమీకరణాలు మారబోతున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు రేపు ఢిల్లీకి వెళున్నారు. ఢిల్లీలో బీజేపీ పెద్దలతో చంద్రబాబు భేటీ కాబోతున్నారు. చంద్రబాబు వెంట జనసేనాని పవన్ కల్యాణ్ కూడా వెళ్లే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రేపు వెళ్లని పక్షంలో చంద్రబాబు పర్యటన తర్వాత పవన్ ఢిల్లీకి వెళ్తారు. రేపు రాత్రికి చంద్రబాబు ఢిల్లీకి చేరుకుంటారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో రానున్న ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ పార్టీల మధ్య పొత్తుపై ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే టీడీపీ, జనసేనలు పొత్తు పెట్టుకుని, కలిసి పని చేస్తున్నాయి. మరోవైపు, జనసేనతో తమ పార్టీ పొత్తులోనే ఉందని రాష్ట్ర బీజేపీ నేతలు చెపుతున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఆసక్తికరంగా మారింది. చంద్రబాబు పర్యటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## విజయసాయిరెడ్డిపై రాజ్యసభ చైర్మన్ కు ఫిర్యాదు చేసిన మాణికం ఠాగూర్

విజయసాయి తనపై రాజ్యసభలో ఆరోపణలు చేశారన్న మాణికం ఠాగూర్

లోక్ సభ సభ్యుడి గురించి రాజ్యసభలో మాట్లాడడం సరికాదని వ్యాఖ్య

ఇది సభా హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందని స్పష్టీకరణ

2లో.

# నన్ను... నా పార్టీని టచ్ చేయడం నీతో కాదు

**- రేవంత్ రెడ్డికి కేసీఆర్ హెచ్చరిక**

**- తనను... పార్టీని కొత్త ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారన్న కేసీఆర్**

**- రేవంత్ రెడ్డి కంటే హేమాహేమీలను ఎదుర్కొన్న చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందని వ్యాఖ్య**

**- తెలంగాణ కోసం తాను ఏనాడూ వెనక్కి పోనన్న బీఆర్ఎస్ అధినేత**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ తన మీద చేసిన వ్యాఖ్యలపై ఈ రోజు బీఆర్ఎస్ భవన్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో కేసీఆర్ స్పందించారు. వ్యక్తిగతంగా తనను.. అలాగే బీఆర్ఎస్ పార్టీని కొత్త ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారని మండిపడ్డారు. తనను... తన పార్టీని టచ్ చేయడం నీతో కాదు... నీ కంటే హేమాహేమీలను ఎదుర్కొన్న చరిత్ర మాకు... మా పార్టీకి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. తెలంగాణను పదేళ్లు పదిలంగా కాపాడాం... ఇప్పుడు మీరు దీనిని పరాయివాళ్ల పాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఏనాడూ వెనక్కిపోడు... ఉడుత బెదిరింపులకు భయపడే ప్రసక్తిలేదని వ్యాఖ్యానించారు. ముందు ముందు ఏందో చూద్దాం... తెలంగాణ ప్రయోజనాల కోసం ఏం చేయాలో నాకు బాగా తెలుసునని అన్నారు. కేంద్రం ఎంత ఒత్తిడి తెచ్చినా పదేళ్లలో ఏనాడూ తెలంగాణ ప్రాజెక్టులు అప్పగించలేదన్నారు. ప్రాజెక్టులు తమకు అప్పగించాలని, లేదంటే మేమే నోటిఫై చేస్తామని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తనను బెదిరించినట్లు తెలిపారు. 'కావాలంటే తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెట్టుకో... నా ప్రభుత్వాన్ని రద్దు చేస్తా... తెలంగాణకు అన్యాయం చేస్తా అంటే అస్సలే ఊరుకోను.. ప్రాజెక్టులు అప్పగించే ప్రసక్తే లేద'ని ఆనాడే కేంద్రమంత్రికి చెప్పానన్నారు.



# కుక్క బిస్కట్ వివాదంపై రాహుల్ గాంధీ వివరణ

**తెలంగాణ వీణ/రాంచీ:** భారత్ జోడో న్యాయ్ యాత్రలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓ కార్యకర్త చేతికి కుక్క బిస్కట్లు ఇచ్చినట్టుగా వైరల్ అయిన వీడియోపై బీజేపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. అసోం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ కాంగ్రెస్ అగ్రనేతపై ఇప్పటికే విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీ తన కార్యకర్తలకు కుక్క తినే బిస్కట్లు ఇస్తున్నారని... కార్యకర్తలను కుక్కల్లా చూస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇతర బీజేపీ నేతలు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. రాహుల్ గాంధీ బిస్కట్లు వేయగా ఓ కుక్క తినలేదు. దీంతో తన చేతిలోని బిస్కట్లను రాహుల్ గాంధీ ఓ కార్యకర్త చేతికి ఇచ్చారు. కుక్క తినడానికి ఇష్టపడని బిస్కట్‌ను కార్యకర్తకు అందిస్తున్నట్లుగా వీడియోలో ఉంది. ఇది వైరల్ కావడం... బీజేపీ నేతలు విమర్శించడంతో రాహుల్ గాంధీ వివరణ ఇచ్చే



ప్రయత్నం చేశారు.తాను బిస్కట్ ఇవ్వాలనుకున్న కుక్కపిల్ల తమ పార్టీ కార్యకర్తదే అన్నారు. ఆ కుక్కపిల్ల తాను ఇచ్చిన బిస్కట్ తినక పోవడంతో, యజమాని చేతికి ఇచ్చి పెట్టమన్నానని స్పష్టం చేశారు. కుక్కను చూస్తే ముచ్చటేసిందని... దీంతో బిస్కట్ ఇచ్చేందుకు ప్రయత్నించానని రాహుల్ గాంధీ చెప్పారు. అయితే కుక్క భయపడి వణికిందని... తాను బిస్కట్ ఇచ్చినప్పటికీ వణికిపోయిందన్నారు. దీంతో ఆ బిస్కట్‌ను కుక్క యజమాని అయిన తన కార్యకర్త చేతికి ఇచ్చి... నీ చేతితోనే తింటుంది... తినిపించండి అని ఇచ్చానని చెప్పారు. ఆ యజమానికి బిస్కట్ ఇవ్వ దంతో కుక్క తిన్నట్లు వెల్లడించారు. ఇందులో ఇబ్బం ది ఏముందో అర్థం కావడం లేదన్నారు. ఇందులో వివాదం చేయడానికి ఏమీ లేదన్నారు. ఝార? ఒడ్‌లోని ధన్‌బాద్ జిల్లాలో ఫిబ్రవరి 4న భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా ఈ వీడియో చిత్రీకరించినట్లు పార్టీ అధికార ప్రతినిధి రాకేశ్ సిన్హా తెలిపారు. రాహుల్ గాంధీ తన కుక్కకు బిస్కట్లు తినిపించే ప్రయత్నం చేశారని... ఆ కుక్క యజమాని హర్షం వ్యక్తం చేశాడని రాకేశ్ సిన్హా పేర్కొన్నారు.

# విజయసాయిరెడ్డిపై రాజ్యసభ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేసిన మాణికం ఠాగూర్

**తెలంగాణ వీణ/అమరావతి:** వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ నేడు రాజ్యసభ ఛైర్మన్ కు ఫిర్యాదు చేశారు. రాజ్యసభలో విజయసాయి తనపై ఆరోపణలు చేశారని మాణికం ఠాగూర్ పేర్కొన్నారు. ఓ లోక్ సభ సభ్యుడి గురించి రాజ్యసభలో మాట్లాడడం సరికాదని అన్నారు. ఇది సభా హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందని స్పష్టం చేశారు. విజయసాయిరెడ్డి ఏపీకి ప్రత్యేక హెూదాపై ప్రధాని మోదీని ఎంతమాత్రం ప్రశ్నించడంలేదని మాణికం ఠాగూర్ విమర్శించారు. 2019 నుంచి కేంద్రం తీసుకువచ్చిన అన్ని బిల్లులకు జగన్ మద్దతు ఉందని వెల్లడించారు. అన్ని ప్రజా వ్యతిరేక బిల్లులకు జగన్ మద్దతు ఇచ్చారని ఆరోపించారు. పార్లమెంటులో కేంద్రానికి మద్దతు ఇచ్చే వైసీపీ, బయట మాత్రం వ్యతిరేకిస్తుంటుందని తెలిపారు. బీజేపీకి జగన్ ఏటీఎంలా మారారని... మోదీ, అమిత్ షాలకు జగన్ లొంగిపోయారని మాణికం ఠాగూర్ విమర్శించారు. కేసుల కోసమే జగన్, విజయసాయి బీజేపీకి లొంగిపోయారని అన్నారు. జగన్ కేంద్రం నుంచి సాధించింది ఏమీ లేదని పేర్కొన్నారు.

# పీఎం కిసాన్ మొత్తం పెంపు అంటూ ప్రచారం... స్పష్టతనిచ్చిన కేంద్రం

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రైతులకు పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా నగదు బదిలీ చేస్తున్న సంగతి తెలిసిందే. రైతులకు పీఎం కిసాన్ పథకం కింద మూడు విడతల్లో రూ.2 వేలు చొప్పున ఏడాదికి రూ.6 వేలు అందిస్తోంది. అయితే ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం రూ.12 వేలకు పెంచుతోందని కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా స్పందించారు. పీఎం కిసాన్ మొత్తం పెంచే ఆలోచన కేంద్రానికి లేదని స్పష్టం చేశారు. మహిళా రైతులకు అందించే సాయం కూడా పెంచబోవడం లేదని తెలిపారు. పీఎం కిసాన్ కింద దేశంలో 11 కోట్ల మంది రైతులు లబ్ది పొందుతున్నారని, ఇప్పటివరకు 15 విడతల్లో రూ.2.81 లక్షల కోట్లు రైతుల ఖాతాలకు బదిలీ చేశామని అర్జున్ ముండా వెల్లడించారు. పీఎం కిసాన్ కింద ఏపీలో 43 లక్షల మంది, తెలంగాణలో 30 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందుతున్నారని, అత్యధికంగా ఉత్తరప్రదేశ్ లో 2.62 కోట్ల మంది పీఎం కిసాన్ లబ్దిదారులు ఉన్నారని కేంద్ర మంత్రి వివరించారు.




# భారత్-మయన్మార్ సరిహద్దుల వెంబడి కంచె:అమిత్ షా

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** భారత్- మయన్మార్ సరిహద్దుల వెంబడి మొత్తం 1,643 కిలోమీటర్ల పొడవునా కంచెను నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మంగళవారం ప్రకటించారు. పటిష్టమైన భద్రత లేని సరిహద్దుల వెంబడి ప్రస్తుతం అమలులో ఉన్న స్వేచ్ఛా సంచార వ్యవస్థ(ఎఫ్ఎంఆర్)కు ఈ చర్య వల్ల అడ్డుకట్ట పడనున్నది. ఎఫ్ఎంఆర్ కారణంగా భారత్-మయన్మార్ సరిహద్దుల్లో నివసించే ప్రజలు 16 కిలోమీటర్ల దూరం వరకు రెండు వైపులా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా స్వేచ్ఛగా తిరగడానికి వీలు కలుగుతుంది. 21,643 కిలోమీటర్ల పొడవైన భారత్- మయన్మార్ సరిహద్దు మిజోరం, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్ మీదుగా సాగుతుంది. భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీలో భాగంగా 2018లో ఎఫ్ఎంఆర్ అమలులోకి వచ్చింది.



సరిహద్దుల మీదుగా భారత్‌లోకి గిరిజన తీవ్రవాదులు చొరపడుతున్నారని ఆరోపిస్తున్న ఇంఫాల్ లోయ ప్రాంత మైతీ తెగకు చెందిన ప్రజలు సరిహద్దుల వెంబడి కంచె నిర్మించాలని చాలాకాలంగా డిమాండు చేస్తున్నారు. కంచె లేకపోవడంతోపాటు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు లేని అంతర్జాతీయ సరిహద్దులను ఆవకాశంగా తీసుకుని స్మగ్లర్లు భారత్‌లోకి మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడు తున్నారని కూబా వారు ఆరోపిస్తున్నారు. భారత్- మయన్మార్ సరిహద్దు వెంబడి 1643 కిలోమీటర్ల పొడవునా కంచె నిర్మించాలని నరేంద్ర మోడీ నిర్ణయించిందని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అమిత్ షా ప్రకటించారు. మెరుగైన నిఘా వ్యవస్థతోపాటు సరిహద్దుల వెంబడి గస్తీ మార్గాన్ని కూడా నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మణిపూర్‌లోని మోరెలో సరిహద్దుల వెంబడి 10 కిలోమీటర్ల కంచెను ఇప్పటికే నిర్మించామని అమిత్ షా తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లో ఒక కిలోమీటరు, మణిపూర్‌లో అదనంగా దాదాపు 20 కిలోమీర్ల కంచె నిర్మాణానికి ఆమోదం లభించిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు.

# లివిన్ రిలేషన్‌షిప్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** భారతీయ సంస్కృతి దెబ్బతింటోందన్న ఉద్దేశంతో, యువతలో మార్పు తీసుకు రావడం కోసం సహజీవనంపై కొన్ని కీలక నిబంధనలను తీసుకువచ్చింది.ఈ బిల్లు ప్రకారం.. ఎవరైతే లివిన్ రిలేషన్‌లో ఉన్నారో, ఎవరైతే సహజీవనం చేయయాలని అనుకొంటున్నారో అలాంటి వారు తమ రిలేషన్‌ను జిల్లా అధికారి వద్ద రిజిస్టర్ చేసుకోవాలి. ఒక వేళ సహజీవనం చేయాలనుకునే వారి వయసు 21 ఏళ్లకంటే తక్కువ ఉంటే వారి తల్లిదండ్రుల సమ్మతి కచ్చితంగా అవసరమవుతుంది.ఈ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిందేనని, లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని ఈ బిల్లు హెచ్చరించింది. సహజీవనం చేసే భాగస్వాములు తమ సంబంధాన్ని నెలరోజుల్లోగా రిజిస్ట్రార్‌కు సమర్పించకపోతే నెల రోజులదాకా జైలు శిక్ష, రూ.10 వేలదాకా జరిమానా, కొన్ని సందర్భాల్లో రెండూ అనుభవించాల్సి ఉంటుంది. తప్పుడు సమాచారం ఇచ్చిన పక్షంలో ఇంకా ఎక్కువ పెనాల్టీని ఎదుర్కోవలసి ఉంటుంది. అలాగే లివిన్ రిలేషన్ షిప్‌లో మహిళను గనుక జీవిత భాగస్వామి వదిలేసినట్లయితే ఆమె భరణం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు. అంతేకాకుండా తమ సహజీవనాన్ని రద్దు చేసుకునేందుకు కూడా బిల్లులో వీలు కల్పించారు.

# కాంగ్రెస్‌లో చేరిన పెద్దపల్లి ఎంపి వెంకటేశ్ నేత

**ఏఐసిసి ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కెసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో చేరిక**

**హస్తం పార్టీలో చేరిన టిటిడి మాజీ సభ్యుడు మన్నె జీవన్ రెడ్డి**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** బిఆర్ఎస్ పార్టీకి చెందిన పెద్దపల్లి (ఎస్సీ) లోక్‌సభ సభ్యుడు డాక్టర్ బొర్లకుంట వెంకటేశ్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరారు. న్యూ ఢిల్లీలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కెసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మంగళవారం ఆయన పార్టీలో చేరారు. కెసి వేణుగోపాల్ వెంకటేశ్ నేతకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కెసి. వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన టిటిడి మాజీ సభ్యుడు మన్నె జీవన్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరా రు. ఆయనతో పాటు ఆ జిల్లాకు చెందిన బిఆర్ ఎస్ నాయకులు రహ్మాన్, పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.చేరికల అనంతరం కెసి. వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఎంపీ వెంకటేశ్ నేత, మన్నె జీవన్ రెడ్డి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశా రు. ఎంపి వెంకటేశ్ నేత, మన్నె జీవన్ రెడ్డిలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి (మహబూ బ్‌నగర్), జనంపల్లి అనిరుధ్ రెడ్డి (జడ్చర్ల), గవినోళ్ల మధుసూదన్ రెడ్డి (దేవరకద్ర), వీర్లపల్లి శంకర్ (షాద్‌నగర్), ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లు రవి, రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డి, ఏఐసిసి ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచందారెడ్డి పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజలు కూడా బీజేపీ ప్రభుత్వానికే పట్టం కట్టబోతున్నారు : ఈటల రాజేందర్

**కేంద్రంలో తిరిగి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వమే వస్తుందని ధీమా**

**తెలంగాణ ప్రజలు కూడా కేంద్రంలో బీజేపీ, మోదీ రావాలని కోరుకుంటున్నారన్న ఈటల**



**తెలంగాణ వీణ/నర్సంపేట:** తెలంగాణ ప్రజలు ఈసారి కూడా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికే పట్టం కట్టబోతున్నారని మాజీ మంత్రి, బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం నర్సంపేటలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్రంలో తిరిగి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఏప్రిల్‌లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ సన్నద్ధమవుతోందన్నారు. తెలంగాణ ప్రజలు కూడా కేంద్రంలో బీజేపీ, మోదీ రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. భారత రాజకీయాల్లో సంకీర్ణ ప్రభుత్వాల అవసరం లేకుండా చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీదే అన్నారు. నరేంద్ర మోదీ వల్ల ప్రపంచంలో భారత దేశానికి మరింత గుర్తింపు వచ్చిందన్నారు. తెలంగాణలో దళిత బంధు, బీసీ బంధులతో ప్రజలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. ప్రజలను మోసం చేసిన కేసీఆర్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో గెలిచిందని ఆరోపించారు. కాంగ్రెస్ తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు.

# 'రేవంత్‌పై కేసు నమోదు చేయాలి...కోర్టును ఆశ్రయిస్తా'...

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎంఎల్‌సి కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై అసభ్యపదజాలం ప్రయోగించిన రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌పై పోలీసులు కేసు నమోదు చేయకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. మాజీ ఎంఎల్ఎ దళితబిడ్డ బాల్కసుమన్‌పై కేసు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అవలంభించిన విధానాలనే ఇప్పుడు అవలంభిస్తోందని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఢిల్లీ రిమోట్ కంట్రోల్ పాలన రాచరిక వ్యవస్థను తలపిస్తోందని పేర్కొన్నారు. సూర్యుడిపై ఉమ్మేస్తే అది తిరిగి మన మీదే పడుతుందన్న విషయం రేవంత్ మరిచిపోవద్దని కవిత హితువు పలికారు.మంగళవారం యాదాద్రి భువనగిరిలో సాంఘీక సంక్షేమ హాస్టల్‌ను ఎంఎల్‌సి కవిత సందర్శించారు. ఇటీవల హాస్టల్‌లో ఇద్దరు పదో తరగతి విద్యార్థినిలు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.



## పంజాగుట్టలో భారీగా డ్రగ్స్ పట్టివేత..



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఒక నైజీరియన్‌ను అరెస్ట్ చేసి డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్న నార్కోటిక్ బ్యూరో..అర కిలో హెరాయిన్, అర కిలో కొకైన్‌ను స్వాధీన పరుచుకున్న నార్కోటిక్ బ్యూరో..పెద్ద మొత్తంలో ఎల్ఎస్‌డీ డ్రగ్స్ తో పాటు ఎండీఎంఏ స్వాధీనం..విదేశాల నుంచి డ్రగ్స్ తెచ్చి హైదరాబాద్‌లో అమ్ముతున్న నైజీరియన్.. హైదరాబాద్‌లో గ్యాంగ్ ఏర్పాటు చేసి డ్రగ్స్ అమ్ముతున్న నైజీరియన్..

## రెండు లక్షల కొత్త ఉద్యోగాల భర్తీ అని చెప్పి... 60 ఉద్యోగాల నోటిఫికేషన్‌తో ఆరంభం చేసిన ప్రభుత్వం



**తెలంగాణ వీణ/హైదరాబాద్:**ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను గుర్తించి ఫిబ్రవరి చివరి నాటికి మిగతా (ఒక లక్ష 99940) ఉద్యోగాలకు షెడ్యూల్ విడుదల చేయాలి.ఈ ఏడాది డిసెంబర్ చివరినాటికి రెండు లక్షల ఉద్యో గాలను భర్తీ చేయాలి.కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదం దరాం ఉద్యోగాల ఖాళీలపై నిరుద్యోగులకు స్పష్టతనివ్వాలి.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళలో 1,60083 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది.42వేల ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించింది. అధికారంలోకి రాగానే 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్సీ కోదండరాం గార్లు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం 60 గ్రూప్ -1 ఉద్యోగాల నోటిఫికేషన్ తో ఆరంభం చేసిందని ...ఈనెలాఖరు వరకు వివిధ ప్రభుత్వ శాఖల్లో (ఒక లక్ష 99940 )ఉద్యోగ ఖాళీలను గుర్తించి ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయాలని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ గారు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ ఖాళీల వివరాలు స్పష్టం చేయడంతో పాటు వెంటనే నోటిఫికేషన్లు ఇస్తే నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి వీలుంటుందని, ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం గార్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారని, మిగతా (ఒక లక్ష 99940) ప్రభుత్వ ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేస్తారో నిరుద్యోగులకు స్పష్టతనివ్వాలని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో 1,60083 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని, 42 వేల ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించిందని కోర్టు కేసుల కారణంగా నియామకాలు జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 2024 డిసెంబర్ 31 నాటికి ఇస్తామన్న 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి గారు ఎన్నికల వేల 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

## డిప్యూటేషన్‌పై వచ్చి.. బల్దియాలో తిష్ట

**- బదిలీ చేసినా మాతృసంస్థకు ససేమిరా..**

**- వైద్య విభాగంలో వరుస ఫిర్యాదులు**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:**జీహెచ్ఎంసీలో డిప్యూటేషన్లపై నియంత్రణ కొరవడింది. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖలో కొందరు వైద్యాధికారుల వ్యవహార శైలి చర్చనీయాంశంగా మారింది. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ నుంచి బల్దియా మెడికల్ విభాగానికి డిప్యూటేషన్‌పై వచ్చిన అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు(ఏఎంఓహెచ్) ఏండ్ల తరబడి తిష్ట వేస్తున్నారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీలోని అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు (ఏఎంఓహెచ్) దాదాపు 17 మంది డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నుంచి డిప్యూటేషన్‌పై వచ్చి పనిచేస్తున్నారు. వాస్తవంగా డిప్యూటేషన్‌పై వచ్చిన వాళ్లు మూడేండ్లు మాత్రమే పనిచేయాలి. ఆ తర్వాత వీరి సేవలు కొనసాగాలంటే సచివాలయ స్థాయిలో నిర్ణయాలు జరగాలి. అది కూడా ఏడాది, అవసరమైతే మరో ఏడాది ..ఇలా గరిష్టంగా ఐదేండ్లు పనిచేయవచ్చు. కానీ వీరిలో కొందరు ఏండ్లుగా ఇక్కడే తిష్ట వేశారు. భార్గవ నారాయణ అనే అధికారి దాదాపు పదేండ్ల క్రితం వచ్చారు.. ఐదేండ్లకు పైగా ఖైరతాబాద్ సర్కిల్‌లో పని చేశారు.



# వైసీపీ పెత్తందారుల ముందు దళితుల ఆత్మగౌరవానికి భంగం

**- దళిత ఎమ్మెల్యేలకే ట్రాన్స్ ఫర్లు..నోరెత్తితే సీట్లు రద్దు - ఈసీ కార్యాలయంలో డేటా చోరీపై సీబీఐ విచారణ జరపాలి - ఊరూరా విధ్వంసమే రాష్ట్రంలో జగన్ మార్క్ - జె బ్రాండ్స్ తరిమేసి మద్యం ధరలు నియంత్రిస్తాం - జగన్‌కు పులివెందులలోనే దిక్కులేదు...కుప్పంలో వేలు పెడతాడా? - జీడీ నెల్లూరు రా...కదలిరా బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు**



**తెలంగాణ వీణ/చిత్తూరు జిల్లా:** జీడీనెల్లూరు పులివెందులలోనే జగన్ ఫ్యూజ్ కాలిపోయింది. వైసీపీ నుండి పోటీ చేయడానికి అభ్యర్థులే దొరకడం లేదు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి ప్రభంజనానికి ఫ్యాన్ రెక్కలు ముక్కలవటం ఖాయం. చిత్తూరు జిల్లాలో మీ మధ్యే పెరిగా. రాజకీయాల్లో ఎవరికీ దక్కని గౌరవం నాకు దక్కిందంటే అది మీ వల్లే. ఎర్రచందనం స్మగ్లింగ్ చేసేవారిని, అవినీతికి పాల్పడే వారిని హెచ్చరిస్తున్నా..ఇక రెండు నెలలే మీ బాగోతం. తర్వాత మీ పరిస్థితి ఏంటో ఆలోచించుకోండి. నా చిన్నతనంలో గ్రామాల్లో కరెంట్ ఉండేది కాదు. ఒక ముఖ్యమంత్రిగా విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చా. సోలార్, గాలితో నేడు కరెంట్ ఉత్పత్తి అవుతోంది. నేడు డ్రైవర్ లెస్ కార్లొచ్చాయి. సంస్కరణల వల్ల సంపద పెరుగుతుంది. పెరిగిన సంపద పేదలకు అందాలి. పేదరికం లేని సమాజం చూడాలన్నదే నా జీవిత లక్ష్యం. హైదరాబాద్ ను నాడు ఐటీ హబ్ గా అభివృద్ధి చేశా. జగన్ రెడ్డి రాష్ట్రానికి పట్టిన శనిగ్రహం. అందుకే రాతియుగం వైపు పోకుండా స్వర్ణయుగం వైపు రావాలని రా..కదలిరా అని పిలుపునిచ్చారు.

### వాలంటీర్లు వైసీపీకి సేవ చేస్తే వదిలిపెట్టం

ఓడిపోతాడని జగన్ రెడ్డి మానసిక రోగంతో బాధపడుతున్నారు. సిద్ధం అంటూ అవినీతి సొమ్ముతో పెద్దపెద్ద కటౌట్లు పెట్టాడు. కానీ జగన్ ని ఓడించి ఇంటికి పంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారు. సిద్ధం అని కటౌట్ చూసినప్పుడు ఉపాధి లేక వలసలు, పెరిగిన ధరలు, బడుగు బలహీనవర్గాలపై దాడులతో పాటు ప్రభుత్వం మిమ్మల్ని పెట్టిన ఇబ్బందులన్నీ గుర్తుకు రావాలి. ఇతను మాకు వద్దు అని ఛీ కోట్టాలి. ఎన్నికల వరకు మీరంతా స్వర్ణయుగం కోసం కష్టపడండి. ఎన్నికల్లో మీరు బటన్ నొక్కితే జగన్ రెడ్డి మైండ్ బ్లాంక్ అవ్వాలి. దానికి మీరు సిద్ధమా? జగన్ ని నమ్ముకుంటే వాలంటీర్లు జైలుకెళ్లక తప్పదు. టీడీపీ వస్తే వాలంటీర్లను తొలగిస్తామని జగన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వాలంటీర్లు ప్రజలకు సేవ చేస్తే మేం వ్యతిరేకించం..కానీ వైసీపీకి సేవ చేసేవారిని వదలిపెట్టం. వాలంటీర్లతో జగన్ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. జగన్ వల్ల రాష్ట్రం ఎలా నష్టపోయిందో ప్రతి ఇంటికి వెళ్లి మీరే వివరించాలి. మీరే నాకు స్టార్ క్యాంపెనయిర్లు. జగన్ మార్క్ అంటూ కొత్తగా ప్రచారం మెదలు పెట్టారు. టీడీపీ హయాంలో రూ.200 కరెంట్ బిల్లు వస్తే నేడు రూ.1000 వస్తోంది. ఇది జగన్ మార్క్. టీడీపీ 5 ఏళ్లలో ఒక్కసారి కరెంట్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన కరెంట్ ఇచ్చాం. 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి జగన్ రెడ్డి ప్రజలపై రూ.64 వేల కోట్ల భారం మోపారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కరెంట్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ ఇస్తాం. రూ.60 ఉన్న మద్యం బాటిల్ ను జగన్ రూ.200లకు పెంచాడు. నాసిరకం బ్రాండ్లతో 30 లక్షల మందికి ఆరోగ్యం పాడై 30 వేల మంది చనిపోయినా జగన్ రెడ్డికి ధనదాహం తీరలేదు. రాబోయే రోజుల్లో తక్కువ ధరకే నాణ్యమైన మద్యం విక్రయిస్తాం. టీడీపీ హయాంలో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులతో 6 లక్షల మందికి ఉద్యోగాలిచ్చాం. 11 డీఎస్సీలు నిర్వహించి 1.50 వేల మందికి టీచర్ ఉద్యోగాలిచ్చాం. జాబు రావాలంటే మళ్లీ బాబు రావాలి. నాడు ఉచితంగా ఇచ్చిన ఇసుక నేడు కిలోల లెక్కల కొనాల్సి వస్తోంది. నేడు ట్రాక్టర్ ఇసుక రూ.5 వేలు. ఈ డబ్బంతా ఎవరికి వెళ్తోంది? ఇసుక దొంగలు ఖబడ్దార్ జాగ్రత్త. ఒక్క గ్రామంలో కూడా డ్రైనేజీ కట్టకపోవటం జగన్ మార్క్ టీడీపీ 25 వేల కి.మీ సీసీ రోడ్లు వేశాం, ఇది నామార్క్. నేడు ఎక్కడైనా రోడ్లు బాగున్నాయా? అన్ని రోడ్లు గుంతలు పెట్టడమే జగన్ మార్క్ అన్నారు.

### దళితులను చంపి డోర్ డెలివరీ చేయడమే జగన్ మార్క్

దళితుల్ని చంపి డోర్ డెలివరి చేయటమే జగన్ పాలన మార్క్, దళితుల్ని లోక్ సభ స్పీకర్ చేయటం టీడీపీ మార్క్. ప్రతి నెలా సక్రమంగా జీతాలివ్వలేకపోవటం జగన్ మార్క్, 43 శాతం పిట్ మెంట్ ఇవ్వటం టీడీపీ మార్క్. అన్ని వర్గాలకు అన్యాయం చేయటమే జగన్ పాలన మార్క్, అన్ని వర్గాలకు మేలు చేయటమే టీడీపీ మార్క్. ప్రభుత్వాలు ప్రజల జీవితాల్లో వెలుగు తీసుకురావాలి, కానీ నేడు పాలకులే సమస్యగా మారారు. ప్రభుత్వమే ప్రజల పట్ల శాపంగా మారింది. మద్యనిషేధం చేస్తేనే ఓట్లడగడుతా అన్నాడు చేశాడా? మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి రూ.25 వేల కోట్ల అప్పులు తెచ్చారు. ఆడబిడ్డలు జగన్ కి ఓటేసే పరిస్థితి లేదు. తాను అర్జునుడినంటూ జగన్ ఊకదంపుడు ఉపన్యాసాలిస్తున్నాడు. ఆయన అర్జునుడు కాదు బస్మాసురుడు. వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా ఈ బస్మాసురుడికి బుద్ధి చెప్పాలి. నవరత్నాలఎవరి జీవితాల్లో అయినా మార్పు వచ్చిందా? ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అన్నాడు, ఐదేళ్లయింది, ఎన్ని జ్యాబ్ క్యాలెండర్లు ఇచ్చాడు, ఎంతమందికి ఉద్యోగాలిచ్చారు? టీడీపీ అధికారంలోకి రాగానే 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, ప్రతి నెలా రూ. 3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తాం. చిత్తూరు జిల్లాలో టీసీఎల్, హీరో, సెల్ కాన్, కార్బన్, డిక్సన్ వంటి వందలాది కంపెనీలు తెచ్చిన ఘనత టీడీపీదే. అన్ని కంపెనీలు తెస్తే...జగన్ రెడ్డి టెర్రరి జంతో పరిశ్రమలు పారిపోయాయి. అమర్ రాజా బ్యాటరీస్ ని చిత్తురు జిల్లా నుంచి తరిమేశారు. వైసీపీ వేధింపులు తట్టుకోలేక గుంటూరు ఎంపీ రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి మనకు అవసరమా? యువత 60 రోజులు సైకిలెక్కి టీడీపీ జనసేన జెండా పట్టుకుని ప్రజల్లో చైతన్యం తీసుకురండి. మీ భవిష్యత్తును బంగారు భవిష్యత్ చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.

### ఉచితంగా యేడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు

ఆడబిడ్డలను అన్ని విధాల అభివృద్ధి చేసిన పార్టీ టీడీపీ. ఆడబిడ్డ నిధి కింద ఇంట్లో ఎంతమంది మహిళలున్నా నెలకు రూ. 1500 ఇస్తాం. తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలున్నా...ఆంక్షలు లేకుండా మోసం చేయకుండా అందరికీ రూ.15 వేలు ఇస్తాం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. నిత్యవసర సరుకుల ధరలు తగ్గిస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం. సబ్సీడీకి పనిముట్లు, వ్యవసాయ పరికరాలు అందిస్తాం. వ్యవసాయాన్ని ఆధునీకరించి రైతుల్ని అన్ని విధాల ఆదుకుంటాం. బీసీలకు రక్షణ చట్టం తెస్తాం. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరందిస్తాం. కేంద్రం ఇచ్చిన రూ.30 వేల కోట్లను ఉపయోగించుకోలేని అసమర్థ ప్రభుత్వం వైసీపీ. వెంకటేశ్వరస్వామిని అపవిత్రం చేస్తున్నారు. భక్తులకు నాణ్యమైన అన్నం అందించలేకపోతున్నారు. వెంకటేశ్వరస్వామిని రాజకీయ పైరవీలకు వాడుకుంటున్నారు. వెంకటేశ్వరస్వామి అన్నీ చూస్తున్నాడు. తప్పు చేసిన వారిని తప్పక శిక్షిస్తాడు.

### ఈసీ కార్యాలయంలో డేటా చోరీపై సీబీఐ విచారణ జరపాలి

ఐప్యాక్ ద్వారా ప్రజల ఓట్లు తొలగిస్తున్నారు. తిరుపతి ఈసీ కార్యాలయంలో డేటా చోరీ చేశారు. దీనిపై సీబీఐ విచారణ జరిపి నిందితుల్ని శిక్షించాలి. ఎర్రచందనం స్మగ్లర్ కి చిత్తురు జిల్లాలో ఎమ్మెల్యే సీటు ఇచ్చారు. అన్నమయ్య జిల్లా కేవీపల్లి మండలంలో కానిస్టేబుల్ ని ఎర్రచందనం మాఫియా కారుతో గుద్ది చంపింది. పోలీసులకే రక్షణ కల్పించలేని వ్యవస్థ ఎందుకు? టీడీపీ ఐదేళ్లలో ఒక్క ఎర్రచందనం దుంగ స్మగ్లింగ్ కాకుండా కాపాడాం. నేడు మళ్లీ ఎర్రచందనం దొంగలు పడ్డారు. తమిళనాడు నుంచి తెస్తున్న రూ.50 కోట్లు దొంగలు ఎత్తుకెళ్లిపోతే దానిపై పోలీసు కంప్లైంట్ ఇస్తే అసలు విషయాలు బయటకొస్తాయన్న భయంతో తేలుకుట్టినా దొంగల్లా ఉండిపోయారు. తిరుపతిలో టీడీఆర్ బాండ్లలో అక్రమాలకు పాల్పడ్డారు. వైసీపీ పాలనలో ప్రతి స్కీమ్, స్కామ్ అన్నారు.

### చిత్తూరు జిల్లాను దోచేసిన పాపాల పెద్దిరెడ్డి

పాపాల పెద్దిరెడ్డి అరాచకాలు పెరిగిపోయాయి. ఇసుక, మద్యం, గనులు, గ్రానైట్ అన్నీ దోచేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గుత్తేదారులు, స్మగ్లర్లంతా వైసీపీ నేతలే. పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారు. శివశక్తి డెయిరీలో రైతులకు తక్కువ ధరకే పాలు పోయాలంట. పెద్దిరెడ్డి చిత్తూరు జిల్లాను దోచేశారు. మీ అక్రమాలన్నీ గుర్తుంచుకుంటా. అంగళ్లులో చేయనితప్పుకు 600 మంది కార్యకర్తలపై అక్రమ కేసులు పెడతారా? నేను తలచుకుంటే 6 వేల కేసులు పెట్టగలను నీ కథ తేలుస్తా. పులివెందుల పంచాయితీ నేడు బయటకొచ్చింది. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.42 వేల కోట్లు దోచుకున్న వ్యక్తి జగన్ రెడ్డి. చనిపోయిన తండ్రిపైనే కేసు పెట్టాలని జగన్ అఫిడవిట్ వేశారు. తాను జైలులో ఉన్నపుడు చెల్లి చేత పాదయాత్ర చేయించారు. అధికారంలోకి వచ్చాక గెంటేశారు. బాబాయిని చంపిన వ్యక్తి రోడ్లమీద తిరుగుతున్నాడు, కోడికత్తి శీను మాత్రం ఐదేళ్ల నుంచి జైల్లో మగ్గుతున్నాడు. నేడు కుటుంబ కలహాలతో రోడ్డెక్కే పరిస్థితికి వచ్చారు. ఆస్తుల పంపకం సరిగా జరగలేదని చెల్లి తిరగబడింది. అంతఃపుర రహస్యాలు వారే చెబుతున్నారు. కుటుంబ సభ్యులతో ఢిల్లీకి రాయభారం నడిపి సోనియా గాంధీ కాళ్లు పట్టుకని బెయిల్ తెచ్చుకున్నాడు. కుటుంబ గొడవలను రాష్ట్ర వ్యవహారంగా మార్చారు. మీ బాబాయ్ ను మీరే చంపుకుని నాపై అపవాదు వేశారు. నాపై అపవాదులు వేసి నిరూపణలో విఫలమయ్యారు. ఏ తప్పు చేయని పార్టీ టీడీపీ. ప్రపంచంలో తెలుగుజాతిని నెం.1 గా ఉండాలన్నదే నా ఆశయం. పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నది ఎన్టీఆర్ ఆశయం. వీటికోసం నా చివరి రక్తపు బొట్టు వరకు పనిచేస్తా. రైతు కుటుంబంలో పుట్టిన నాకు రైతుల కష్టాలు తెలుసు. ఉమ్మడి ముఖ్యమంత్రిగా బయోటెక్నాలజీకి ప్రాధాన్యత ఇచ్చా. నేడు మీ మధ్య ఉన్న టీడీపీ ఇన్ చార్జ్ డా.థామస్ బయెటెక్నాలజీ చదివి, 100 దేశాలు తిరిగి టెస్ట్ ట్యూబ్ పై పరిశోధనలు చేసి నిపుణుడిగా తయారయ్యాడు. అందుకే పిలిచి ఇన్చార్జి భాద్యతలు అప్పగించా. దళిత ద్రోహి జగన్ రెడ్డి. ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారు. ఎస్సీలకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు నిర్వీర్యం చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నిలిపేశారు. నేను కులాంతర వివాహాల్ని ప్రోత్సహించా. కానీ జగన్ రెడ్డి ఇవన్నీ రద్దు చేసి దళితులకు అన్యాయం చేశారు. నాలుగేళ్లలో దళితులపై 6 వేల కేసులు పెట్టారు, 188 మంది దళితులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. లిక్కర్ మాఫియాను ప్రశ్నించిన ఓం ప్రకాష్ పుంగనూరులో శవమై తేలాడు. జడ్జి రామకృష్ణను వేధించారు. పూతలపట్టు ఎమ్మెల్యేకు సీటివ్వలేదు. పాపాల పెద్దిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిల అవినీతి జగన్ కి కనిపించటం లేదా? సత్యవేడు నియోజకవర్గంలో రోజుకు 200 టిప్పర్ల ఇసుక తమిళనాడుకు పాపాల పెద్దిరెడ్డి తరలిస్తున్నారని ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేనే చెప్పాడు. చివరకు పెత్తందారీ వ్యవస్థను భరించలేక వైసీపీకి బైబై చెప్పాడు. వైసీపీకి అభ్యర్థులు లేరు. ఆవులపల్లి రిజర్వాయర్ పనుల కోసం రూ.600 కోట్లు అడ్వాన్స్ తీసుకుని ప్రభుత్వానికి పంగనామాలు పెట్టారు. అయ్యప్ప లేఅవుట్ లో పోయిన డబ్బులపై నోరు మెదపని దొంగలు వీళ్లు. స్కూటర్ లో తిరిగే పెద్దిరెడ్డికి రూ.35 వేల కోట్లు ఎలా వచ్చాయని వైసీపీ ఎమ్మెల్యేనే ప్రశ్నించాడు. దీనికి సమాధానం చెప్పే ధైర్యం పెద్దిరెడ్డికి ఉందా? నగరిలో మంత్రి రోజా..మహిళల భద్రత గాలికొదిలి పొరుగు రాష్ట్రాల్లో చిందుల చేస్తోంది. మున్సిపల్ వైస్ చైర్మన్ ఇస్తామని దళిత మహిళ వద్ద రూ.70 లక్షలు వసూలు చేశారు. నగరికి నలుగులు ఎమ్మెల్యేలు ఉండి వాటాలేసుకుని దోచుకుంటున్నారు. దొంగ ఓట్లకు బ్రాండ్ అంబాసిడర్ చెవిరెడ్డి...ఆయన ఒంగోలు ఎంపీ అభ్యర్ధి అంటా? స్వర్ణముఖి నదిలో రోజుకు వందల ట్రక్కుల ఇసుక దోచుకుంటున్నారు. పలమనేరు ఎమ్మెల్యే గ్రానైట్ లో ఎక్కడిడక్కడ దోచేశాడు. జనార్ధన్ నాయుడు అనే వ్యక్తికి చెందిన గ్రానైట్ లాక్కుని కరెంట్ బిల్లులు కూడా కట్టడం లేదు. పూతలపట్టు ఎమ్మెల్యే పెత్తందార్ల కాళ్ల కింద నలిగిపోయాడు. చిత్తూరు ఎమ్మెల్యే ఇసుక మాఫియా అంతా ఆయనదే. కార్పోరేషన్ లో అవినీతి లేకుండా ఏమీ జరగదు. ఇప్పుడు ఎర్రచందనం స్మగ్లర్ కి సీటిచ్చారు. ఇలాంటి స్మగ్లర్ ని మీరు గెలిపిస్తారా? పులివెందులలోనే జగన్ ఫ్యూజ్ కాలిపోయింది, పుంగనూరులో ఇంకు మారిపోయింది. మీరు గెలిచే పరిస్థితి లేదు. టీడీపీ - జనసేన గాలి ఉధృతంగా వీస్తోంది. ఈ ప్రభంజనానికి వైసీపీ ఫ్యాన్ రెక్కలు విరిగిపోవటం ఖాయం అన్నారు.

### చిత్తూరు జిల్లాకు ఈ హామీలు ఇస్తున్నా..

హంద్రీ నీవా పూర్తి చేస్తాం..కృష్ణాపురం రిజర్వాయర్ కి నీరిస్తాం. ఎన్టీఆర్ జలాయాశయం ద్వారా కరువు లేకుండా చేస్తాం. సోమశిల స్వర్ణముఖి లింక్ కెనాల్ ద్వారా నగరికి నీళ్లు తెస్తాం. జిల్లాలో ప్రతి చెరువుకి నీళ్లిస్తాం. పలమనేరులో టమోటా, మామిడి మార్కెట్ నిర్మాణాన్ని నిలిపేశారు.. దాన్ని పూర్తి చేస్తాం. కైగల్ రిజర్వాయర్ నిర్మిస్తాం. నింద్రలో మూతపడిన షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తాం. నగరిలో చేనేత కార్మికుల్ని ఆదుకుంటాం. పొలాల్లో రైతులకు సోలార్ పంపు సెంట్లు ఏర్పాటు చేసి అదనపు ఆదాయం సంపాదించేలా ప్రణాళిక రూపొందిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.

## మత్తు పదార్థాలపై పోలీస్ ఫోకస్






**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాన్ షాపులలో మంగళవారం పోలీస్ అధికారులు ఆకస్మిక దాడులను నిర్వహించారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాలు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసమే పాన్ షాపులపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పోలీస్ అధికారులకు ఆదేశించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇకపై కూడా ఇలాంటి ఆకస్మిక దాడులు కొనసాగుతాయని తెలిపారు. పాన్ షాప్ యజమానులు గానీ, మరే ఇతర వ్యక్తులు గానీ నిషేధిత గంజాయి లాంటి మత్తు పదార్థాలను విక్రయించడం సరఫరా చేయడం లాంటివి చేస్తే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయికి బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.

## బ్రేక్ దర్శనం భక్తులకు ఎస్ఎంఎస్ పే సిస్టమ్

**- ఎంబిసి-34కు వెళ్లాల్సిన అవసరం లేదు**

**- ఆన్‌లైన్‌లో సొమ్ము చెల్లించి టికెట్ ప్రింట్ తీసుకోవచ్చు**

**తెలంగాణ వీణ/తిరుమల :** తిరుమల శ్రీవారిదర్శనం కోసం విచక్షణ కోటాలో కేటాయించే బ్రేక్ దర్శనం టికెట్లు పొందే భక్తుల సౌకర్యార్థం టీటీడీ నూతనంగా ఎస్ఎంఎస్ పే సిస్టమ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి ఈ విధానాన్ని అమలుచేస్తోంది. నూతన విధానంలో ఎస్ఎంఎస్ ద్వారా పే లింక్ ను పంపుతారు. భక్తులు ఆ లింక్ పైన క్లిక్ చేసి యుపిఐ లేదా క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డు ద్వారా ఆన్లైన్ లో సొమ్ము చెల్లించి ఎంబీసీ–34 కౌంటర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా బ్రేక్ దర్శన టికెట్లు ప్రింట్ తీసుకోవచ్చు. ఇప్పటికే ఆఫ్‌లైన్‌లో సిఆర్ఓలో లక్కీడిప్ ద్వారా ఆర్జిత సేవాటికెట్లు పొందుతున్న భక్తులకు ఈ విధానం అమలు చేస్తున్నారు.

## అనాథలకు అండగా నిలవాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** అనాథ పిల్లలకు అండగా ఉండాలని, సామాజిక బాధ్యతగా వారిని సంరక్షించాలని ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం సుందరయ్య విజ్ఞానం కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం, మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా పరిధిలో ఉన్న చైల్డ్, అనాథశ్రయాలు, శిశు సంరక్షణ కేంద్రాల్లో ఉండే చిన్నారులకు జారీ చేసిన కుల, ఆదాయ, బర్త్, ఆధార్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దల సంరక్షణ లేక, కుటుంబ సభ్యులను కోల్పోయిన ఎంతోమంది చిన్నారులకు ప్రభుత్వ ధృవీకరణ పత్రాలను తీసుకోవడం అత్యంత క్లిష్టతరమని అన్నారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో వారికి గుర్తింపు, ధృవీకరణ పత్రాలను జారీ అభినందనీయమని పేర్కొన్నారు. ఏ తోడు లేకున్నాగాని ప్రభుత్వం, సమాజం తోడుంటూ వీరిని ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతో మంది అభాగ్యులకు ఈ తరహా స్పెషల్ డ్రైవ్‌లతో విద్యా, ఉద్యోగాలకు అవసరమైన ధృవీకరణ పత్రాలను సులభంగా పొందేందుకు వీలు ఉంటుందన్నారు. అనాథ సంరక్షణకు ప్రభుత్వం నుంచి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామని, సంరక్షకులను కోల్పోయిన చిన్నారులను గుర్తించి చైల్డ్ కేర్ సెంటర్‌ల్లో చేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. అందరీ సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, కలెక్టర్ అనుదీప్, ఎన్జీజీవోలు, చైల్డ్ కేర్ సెంటర్లతోపాటు, మహి ళ శిశు సంక్షేమ శాఖ పరిధిలోని శిశు విహార్ అధికారులు పాల్గొన్నారు.



## పల్లెల అభివృద్ధికి ప్రత్యేక అధికారులు కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**




**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**ప్రత్యేక అధికారులకు ప్రభుత్వం ప్రత్యేక అధికారుల భాధ్యతలు అప్పగించిందని పల్లెలు అభివృద్ధికి ప్రత్యేక అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఆదర్వర్యంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల విధులపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పాలకవర్గం ఫిబ్రవరి 1వ తేదీ సాయంత్రం వరకు ముగియడంతో ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు చెప్పారు. జిల్లాలోని 479 గ్రామ పంచాయతీలకు 218 మంది ప్రత్యేక అధికారులను నియమించినట్లు చెప్పారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీ పాలకవర్గ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరిగే వరకు పరిపాలనా సౌలభ్యత కొరకు ప్రజలకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రత్యేక అధికారులు ద్వారా విధులు నిర్వహించుటకు అధికారాలు కల్పించినట్లు చెప్పారు. ప్రత్యేక అధికారులు పంచాయతి విధుల నిర్వహణపై అవగాహనకు ప్రత్యేకంగా శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రత్యేక అధికారులు చట్టంలో పేర్కొన్న విధంగా విధులు నిర్వహించుటకు సమగ్రమైన అవగాహన కలిగి ఉండేందుకు ఈ అవగాహన కార్యక్రమం దోహదపడుతుందని చెప్పారు. సర్పంచుల యొక్క అన్ని విధులు ప్రత్యేక అధికారులకు ఉంటాయని చెప్పారు. గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహణ, మొక్కలు పెంపకం, ఇంటింటి నుండి వ్యర్థాలు సేకరణ, డ్రై వేస్ట్ వ్యర్థాలు నిర్వహణ, పన్నులు వసూళ్లు వంటి ఎంతో ప్రాధాన్యమైన విధులు నిర్వహించాల్సి ఉంటుందని గ్రామాలు అభివృద్ధిలో ప్రత్యేక అధికారుల విధులు అత్యంత ప్రధానమైనవని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యతల మేరకు ప్రత్యేక అధికారులు విధులు నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు. గ్రామాల్లో జరుగుతున్న పనులను ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేస్తూ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేయాలని చెప్పారు. పంచాయతీల్లో జరుగుతున్న పనుల యొక్క బిల్లులు చెల్లింపులు ఫర్లకు మాత్రమే చెల్లింపు చేయాలని, వ్యక్తులకు చెల్లింపులు చేయొద్దని సూచించారు. గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామి పథకం పనులను తనిఖీ చేయాలని చెప్పారు. గ్రామాల్లో మంచినీటి సరఫరా తీరును పరిశీలించాలని ఎక్కడైనా పైపులైన్లు లీకేజిలు, మరమ్మత్తులున్నా తక్షణమే చేపట్టి మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు సరఫరా జరగాలని చెప్పారు. మంచినీటి కుళాయిలు లేని ఇళ్లను గుర్తించి కుళాయిలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మంచినీటి ట్యాంకులను ప్రతి 10 రోజులకొకసారి పరిశుభ్రం చేపించాలని చెప్పారు. ఈ నెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలు గురించి ప్రస్తావిస్తూ ప్రభుత్వం గ్రామాల పరిశుభ్రతకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలను చేపట్టిందని కార్యక్రమాలను పకడ్బందిగా నిర్వహించాలని చెప్పారు. ప్రారంభరోజైన 7వ తేదీన గ్రామసభలు నిర్వహించుట, గ్రామసభలకు మహిళా, యువజన సంఘాలతో పాటు గ్రామపెద్దలను, గ్రామస్థాయి అధికారులను, ప్రజాప్రతి నిధులను ఆహ్వానించి ప్రత్యేక అధికారుల పాలనను వివరించాలని చెప్పారు. అలాగే గ్రామంలోని సమస్యలను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహించాలని చెప్పారు. ప్రజలు, ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధులు, యువత, మహిళా సంఘాలు తదితరులు గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి గుర్తించిన సమస్యలు పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. యువత మద్యం, గుట్కా గంజాయి వంటి మత్తు పదార్థాల వ్యవనాలకు లోనవ్వడం వల్ల సంభవించే ఆరోగ్య సమస్యలు, అనర్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.మదుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, డిప్యూటి సిఈఓ నాగలక్ష్మి, యంపిడిఓలు, యంపిఓలు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ఇంద్రవెల్లి కాల్పుల పాపం కాంగ్రెస్‌దే

**- 60 ఏండ్ల పాలనలో ఆదివాసీలను పట్టించుకోలేదు**

**- గిరిజనుల ఓట్ల కోసమే ఇంద్రవెల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ సభ**

**- కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే గూడేల్లో ప్రగతి కాంతులు**

**- మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి**



**తెలంగాణ వీణ/నిర్మల్:** నాటి ఇంద్రవెల్లి కాల్పుల పాపం ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీదేనని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి విమర్శించారు. దాదాపు 40 ఏండ్ల క్రితం అంజయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఇంద్రవెల్లిలో ఆదివాసీలను బలి తీసుకున్నారని ఆరోపించారు. మంగళవారం నిర్మల్‌లోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అప్పట్లో సంచలనం సృష్టించిన ఇంద్రవెల్లి పోలీస్ కాల్పుల ఘటనను యావత్ దేశం ముక్తకంఠంతో ఖండించిందని అన్నారు. ఈ మారణకాండలో 250 మందికిపైగా ఆదివాసీలు మరణించినట్టు చెప్పారు. గత చరిత్ర తెలియని ఇప్పటి కాంగ్రెస్ నేత, సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఇంద్రవెల్లిలో సభ నిర్వహించి అమరులకు నివాళులు అర్పించడం హాస్యాస్పదంగా ఉన్నదని అన్నారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడు ఆదివాసీలను పట్టించుకున్న పాపాన పోలేదని, కేవలం గిరిజనుల ఓట్ల కోసమే ఇంద్రవెల్లిలో రేవంత్‌రెడ్డి సభ పెట్టారని విమర్శించారు. ఈ సభలో కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులను దూషించడానికే రేవంత్‌రెడ్డి అధిక ప్రాధాన్యతనిచ్చారని, సీఎం మాట్లాడిన భాషపై చిన్న పిల్లలు, మహిళలు అసహ్యాం చుకుంటున్నారని తెలిపారు. తమ ప్రాంతానికి సీఎం వస్తే అభివృద్ధి జరుగుతుందని, నిధులు మంజూరు చేస్తారని ఆదివాసీలు ఆశించారని, వారి ఆశలను వమ్ము చేస్తూ గిరిజనుల అభివృద్ధి కోసం సీఎం నయా పైసా మంజూరు చేయలేదని మండిపడ్డారు. ఆదివాసుల ఆరాధ్య దైవం నాగోబా ఆలయ నిర్మాణానికి కేసీఆర్ ప్రభుత్వమే రూ.ఆరు కోట్లు మంజూరు చేసిందన్నారు. తప్పుడు వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు ప్రజలతో కలిసి పోరాడుతామని హెచ్చరించారు.

# వేసవిలో అటవీ ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి: మంత్రి కొండా సురేఖ

**తెలంగాణ వీణ/హైదరాబాద్:**అటవీ ప్రాంతాల్లో కనెక్టివిటీకి ఎంత ప్రాధాన్యతనిస్తున్నామో, వన్యప్రాణుల సంరక్షణకు అంతే ప్రాధాన్యాతనివ్వాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో తన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో స్టేట్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ ఛైర్మన్ శ్రీమతి కొండా సురేఖ అధ్యక్షతన ఏడవ స్టేట్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అటవీ, పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్, పిసిసిఎఫ్ (హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం. డోబ్రియాల్, పిసిసిఎఫ్ (వైల్డ్ లైఫ్) ఎం సి పర్గెయిన్, ఫీల్డ్ డైరక్టర్ లు క్షితిజ, శాంతారాం, బోర్డు అధికారులు, సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఆర్ అండ్ బి, పంచాయతీ, పశుసంవర్ధక శాఖ అధికారులు, బిసిఎన్ఎల్, టి ఫైబర్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలు:మారుమూల ప్రాంతాల్లో సెల్ ఫోన్ కనెక్టివిటీని పెంచేందుకు వచ్చిన 19 ప్రతిపాదనలను స్టేట్ వైల్డ్ లైఫ్ బోర్డ్ ఆమోదించింది. కోర్ ఏరియా పరిధిలోకి వచ్చే ఐదు ప్రతిపాదనలను బోర్డ్ ఆమోదించలేదు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలతో పాటు అటవీ ప్రాంతాల్లో ఉన్న ఆవాసాలకు టి ఫైబర్ కనెక్టివిటిని కల్పించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. కవ్వాల్ టైగర్ రిజర్వ్ కు కొనసాగింపుగా కన్సర్వేషన్ రిజర్వ్ ఏర్పాటు ప్రతిపాదనకు స్టేట్ వైల్డ్ లైఫ్ బోర్డ్ ఆమోదం తెలిపింది. త్వరలోనే ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపాలని నిర్ణయించారు. దీని ద్వారా కవ్వాల్ టైగర్ రిజర్వ్ తాడోబా టైగర్ రిజర్వ్ మధ్య కన్జర్వేషన్ రిజర్వ్ ఏర్పాటవుతుంది. పులుల స్వేచ్ఛగా సంచరించేందుకు కాగజ్ నగర్, ఆసిఫాబాద్ డివిజన్లలో మొత్తం 1492 చ.కి.మీ ల పరిధిలో కన్జర్వేషన్ రిజర్వ్ రూపుదిద్దుకోనున్నది. వన్య ప్రాణుల దాడుల్లో చనిపోయిన వారికిచ్చే నష్టపరిహారాన్ని 10 లక్షలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం



గతంలోనే తీసుకున్న నిర్ణయాన్ని వైల్డ్ లైఫ్ బోర్డ్ ఆమోదించింది. పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు నుంచి ప్రైవేట్ యాజమాన్యంలోని ఏనుగులను మతపరమైన ఊరేగింపులు, ఇతర సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకురావడానికి ఎన్‌ఓసి జారీ చేయాలని అభ్యర్థిస్తూ అటవీ శాఖలో అనేక దరఖాస్తులు వచ్చాయి. గత 3 సంవత్సరాలలో 50 దరఖాస్తులకు ఆమోదం లభించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రత్యేక సందర్భాల్లో ఏనుగుల వినియోగం పై త్వరలో విధివిధానాలను రూపొందించాలని మంత్రి ఆదేశించారు. అధికారులు, అటవీ నిపుణులు సమన్వయంతో వ్యవహరించి ఎన్ని ప్యాసేజ్ లు ఏర్పాటు చేయాలో నిర్ణయించాలని సూచించారు. రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించాలని మంత్రి సూచించారు. త్వరలోనే రాష్ట్ర స్థాయి ఎకో టూరిజం పాలసీని రూపొందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. సత్తుపల్లి, కిన్నెరసాని ప్రాంతాల్లో అడవి దున్నల సంఖ్య పెరిగిన నేపథ్యంలో ప్రత్యేక శాంక్చురీ ఏర్పాటు ప్రతిపాదనల పై చర్చ జరగింది. ప్రత్యేక శాంక్చురీ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి అధికారులకు సూచించారు. కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ల నిర్వహణ పై ఫీల్డ్ డైరక్టర్ లు ఇద్దరు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో గ్రామాల తరలింపు పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోనూ గ్రామాల తరలింపు ప్రక్రియ పై అధ్యయనం చేయాలని సూచించారు. టైగర్ ట్రాకర్స్‌తోపాటు అటవీ శాఖలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించేలా చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. వేసవిలో అటవీ ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. టైగర్ రిజర్వుల్లో అగ్ని ప్రమాదాలను జీరో స్థాయికి తీసుకురావాలని, ఆ దిశగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశాలు జారీ చేశారు. అటవీ సమీప గ్రామాల ప్రజలను అగ్ని ప్రమాదాల నివారణ దిశగా చైతన్యవంతం చేసే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్టేట్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ ఏర్పాటు చేసిన స్టాండింగ్ కమిటీ విధులు, అధికారాలుబీ వన్యప్రాణుల రక్షిత ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు చేపట్టేందుకు చర్యలు, రక్షిత ప్రాంతాల్లో 4 జి మొబైల్ టవర్ల నిర్మాణం, ఆప్టికల్ ఫైబర్ కేబుళ్ళ ఏర్పాటు, రోడ్ల నిర్మాణంబీ టైగర్ రిజర్వ్‌లు, ఇతర రక్షిత ప్రాంతాలలో కమ్యూనిటీ ఆధారిత పర్యావరణ పర్యాటకాన్ని ప్రోత్సహించడం తదితర అంశాల పై బోర్డు చర్చించింది. అటవీ శాఖలో పనిచేసే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి సకాలంలో జీతాల చెల్లింపు, కన్జర్వేషన్ రిజర్వ్ ఏర్పాటు, వన్యప్రాణుల దాడులలో పరిహారం పెంపు పట్ల మంత్రి చూపిన చొరవకు బోర్డు సభ్యులందరు మంత్రిని హృదయపూర్వకంగా అభినందించారు.

తెలంగాణ వీణ



# హైదరాబాద్

## ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో వరంగల్‌లో 28న యువజన రాష్ట్ర సమ్మేళనం




**తెలంగాణ వీణ/కాప్రా :** వలి దేశ పాలకుల విధానాలు నేటి యువత కర్తవ్యం అనే అంశంపై రాష్ట్ర యువజన సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్ర లు తెలిపారు.ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో వరంగల్ లో ఈ నెల 28న రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సుకు సంబంధించిన గోడ పత్రికను హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో విడుదల చేశారు.ఈ సదస్సుకు రాష్ట్రంలో ఉన్న అన్ని యువజన, విద్యార్థి,మేధావి వర్గ బాధ్యులను ఆహ్వానించనున్నట్లు, అదేవిధంగా జాతీయ నేతలు పాల్గొంటారని తెలిపారు, ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్ర లు మాట్లాడుతూ భారతదేశంలోనే యువత ఎక్కువ ఉందని చెప్పారు. ప్రపంచంలో 186 కోట్లమంది యువజనులు ఉంటే అందులో 28 శాతం భారతీయులేనన్నారు. నవ యువకులతో నవనవలాడుతున్న యువజన దేశం భారత్ అన్నారు. ఏ దేశానికి లేనంత యువ సంపద మనకున్న ప్పటికీ ఉత్తేజం, ఉత్సాహం కరువయ్యాయన్నారు. పాలకుల వినాశకర విద్యా విధానాల కారణంగా దేశంలోని 30శాతం మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అకాశాలు లేవన్నారు. రాష్ట్రానికి విభజన హామీలకు దిక్కులేదని,బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసే లేదన్నారు. ఖాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం,సైనిక్ స్కూల్స్ వంటి హామీలను నెరవేర్చలేదన్నారు.కనీసం వీటినైనా నిర్మించి ఉంటే వేలాది మందికి ఉపాధి లభించి ఉండేదన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న వినాశకర ఆర్థిక విధానాల ఫలితంగా చదువుకు తగ్గ ఉద్యోగాలు రావడం లేదని విమర్శించారు. డిగ్రీలు, పీజీలు, పీహెచ్ఎలు బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, లా కోర్సులు చదివినవారు కూడా చివరకు రైల్వే గ్యాంగ్మన్ ఉద్యోగాలకు, పోలీస్ కానిస్టేబుల్, హోంగార్డు ఉద్యోగాలకు అవకాశాలులేక వలస పోయే వారు కొందరైతే, మరికొంతమంది నిరాశ, నిస్పృహలతో కొకొయిన్, హెరాయిన్ వంటి మత్తు మందులకు బానిసలవుతున్నారన్నారు. అవినీతి, దోపిడీలకు ఆస్కారం లేని సమాజం యువత ఆకాంక్ష అని చెప్పారు. ఇది యువతతోనే సాధ్యమని, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. యువజన సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు యువతకు పిలుపునిచ్చారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఆఫీస్ బేరర్స్ వెంకటేశ్వర్లు,టి.సత్య ప్రసాద్,రామకృష్ణ, మహేందర్, శ్రీమాన్, యుగంధర్ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లంకి మహేష్, ఉపేందర్, మహేష్, శ్రీనాథ్ రెడ్డి, రవి, శ్రీనివాస్, సుధీర్,రవి కుమార్, నయీమ్ లతో కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ ఖబడ్దార్: తుంగతుర్తి రవి




**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ బస్ డిపో ఎదురుగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టి బొమ్మ దహనం. నిన్న సీఎం రేవంత్ రెడ్డి పైన అసభ్య పదజాలం తో వ్యాఖ్యలు చేసిన బి ఆర్ స్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేసి, అనంతరం మేడిపల్లి పి ఎస్ లో బాల్క సుమన్ పైన కంప్లైంట్ చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, ప్రభాకర్ రెడ్డి,దర్గా సుధాకర్ రెడ్డి,జంగాచారి,సురేందర్ రెడ్డి, రంజిత్ రెడ్డి,పవన్ గౌడ్,మజర్, కవిడె కుమార్, నాగరాజు,మణిరం నాయక్, జైహింద్, నర్సింహా రెడ్డి, కే . కుమార్, సునిల్, ఎన్ ఎన్ కె దుర్గ, సుదర్శన్ రెడ్డి , భరత్, గణేష్ నాయక్, సుధీర్, సాయిరాం,ఉదయ్ రాజ్ గౌడ్,జలగం శరత్ గౌడ్ , మహేష్,ప్రభంజన్, అర్జున్, శ్రవణ్, వంశీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొనటం జరిగింది.

## 24 గంటల్లో బాల్క సుమన్‌ను అరెస్టు చేయాలి




**తెలంగాణ వీణ/ఓయూ:** 24 గంటల్లో బాల్క సుమన్‌ను అరెస్టు చేయాలని ఓయూ పోలీస్ స్టేషన్ లో ఓయూ విద్యార్థులు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో టీపీసీసీ అధికార ప్రతినిధి తెలంగాణ నిరుద్యోగ ఫ్రంట్ చైర్మన్ దయాకర్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తెలంగాణలో తిరగనివ్వమని హెచ్చరించారు 24 గంటల్లో సీఎం రేవంత్ రెడ్డికి బాల్క సుమన్ క్షమాపణ చెప్పాలినీ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పైన ఎవరైనా ఆవాక్కులు చివాక్కులు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు.

## జిఎస్ 9 టీవీ, తెలంగాణ వీణ డైలీ దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జీడిమెట్ల సిఐ శ్రీనివాస్




**తెలంగాణ వీణ/కుత్బుల్లాపూర్:** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తాయని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి లోని జీడిమెట్ల పి ఎస్‌లో జిఎస్ 9 టీవీ మరియు తెలంగాణ వీణ డైలీ దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన జీడిమెట్ల సిఐ శ్రీనివాస్‌ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ ఒక్క పార్టీ, వర్గానికి కొమ్ము కాయకుండ ప్రజల పక్షాన నిలబడి నిజాన్ని నిర్భయంగా చెప్పగలుగుతున్నందు వల్లే జిఎస్ 9 టీవీ మరియు తెలంగాణ వీణ డైలీ దినపత్రికను క్యాలెండర్‌కు విశేష ప్రజాధరణ వచ్చిందన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా నిత్య నూతనంగా కథనాలను ప్రచురిస్తూ, ప్రతి వ్యక్తిని తట్టి లేపుతుందన్నారు. పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను వెలికి తీయడంలో ముందున్న జిఎస్ 9 టీవీ, తెలంగాణ వీణ డైలీ దినపత్రిక యాజమాన్యానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఎస్ఐ హరీష్, ఎస్ఐ సతీష్, సుభాష్ నగర్ డివిజన్ పోలా శ్రీకాంత్, సూరారం డివిజన్ ఉప్పల భాస్కర్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జిఎస్ 9 టీవీ రిపోర్టర్ శ్యామల.వెంకటేష్ పాల్గొన్నారు.

## 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ విజయవంతం చేయండి



**తెలంగాణ వీణ/కాప్రా :**దేశం కోసం శ్రమిస్తున్న కార్మిక, రైతుల జీవితాలు మరియు జీవనోపాధిపై నిరంతరాయంగా అనాగరిక దాడులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తుందని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శులు జీ. దామోదర్ రెడ్డి, ఈ. ఉమా మహేష్ ఆరోపించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలనీ కోరుతూ ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో సమ్మె గోడ పత్రికను సీపీఐ ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శులు జీ. దామోదర్ రెడ్డి, ఈ. ఉమా మహేష్ లు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పరిపాలనా అధికారాలను పూర్తిగా దుర్వినియోగం చేస్తూ, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజల హక్కులను కాలరాస్తోందని, ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తుందని మండిపడ్డారు. కార్మికుల సంక్షేమం కోసం పోరాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం నిరంకుశంగా రద్దు చేసి, కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించి కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చివేసింది ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నల్ల కోడ్లతో దేశంలోని కార్మికులంతా హక్కులు, సామాజిక భద్రతను కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రధాని మోడీ రైతులకు ఇచ్చిన ఏఒక్క హామీని నెరవేర్చకుండా మోసం చేసాడని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ కళ్ళు తెరిపించేందుకు కార్మికులు, రైతులు కలసి ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ నిర్వహిస్తున్నామని, సామాన్య ప్రజలు, విద్యార్థి, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులు, రైతులు పెద్దఎత్తున పాల్గొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామిక/గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, తోటపల్లి శంకర్, రొయ్యల కృష్ణమూర్తి, హరనాథ్ రావు, స్వామి, రచ్చ కిషన్, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బాలోత్సవ్ బ్రోచర్ ఆవిష్కరణ

**- ఈనెల 26,27,28 తేదీలలో పిల్లల పండగ - ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి సి ఈ ఆర్ క్లబ్లో ఈనెల 26,27,28 తేదీలలో జరుగు బాలోత్సవ్ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆవిష్కరింప చేయించడం జరిగిందని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి వారిని ప్రోత్సహించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి ఈ తెలంగాణ బాలోత్సవ్ లాంటి వేదికలు ఎంతో అవసరమని మద్దెల శివకుమార్ పేర్కొన్నారు. బాలోత్సవ్ కార్యక్రమానికి మల్లు భట్టి విక్రమార్కను ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ తెలంగాణ బాలోత్సవ్ బ్రోచర్ ఆవిష్కరణలో డిప్యూటీ చీఫ్ మినిస్టర్ శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతోపాటు సింగరేణి రిటైర్డ్ జనరల్ మేనేజర్ అందెల ఆనందరావు ఎస్ జి టి యు రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం ఆదర్శ ఫౌండేషన్ అధినేత కుసుమ భోగరాజులున్నారు.

## అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే





**తెలంగాణ వీణ/ఉప్పల్:** అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే నంబర్ 1 నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కాప్రా మున్సిపల్ కార్యాలయం లో కాప్రా డివిజన్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అందరూ తమ డివిజన్లలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి,దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయి జెన్ శేకర్,వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడాలో బాల్కన్ సుమన్ దిష్టిబొమ్మ దహనం




**తెలంగాణ వీణ/ఉప్పల్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం, హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమాలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్,హబ్సిగూడ డివిజన్ జనరల్-సెక్రెటరీ ధర్మేందర్ నాయక్ (ధర్మా)ఉప్పల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్,డివిజన్ నాయకులు ఉప్పల్ బ్లాక్ ఉపాధ్యక్షులు మురళీకృష్ణ ముదిరాజ్,చింతల బాబు నర్సిగ్ రావు హబ్సిగూడ సెక్రటరీ షేక్ షబ్బీర్, శివరాజ్, రఘు,రాఘవేంద్ర ప్రసాద్ సాయికుమార్,సుమన్ నాయక్,టింకూ ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రిటైర్డ్ సిఐ లక్ష్మీనారాయణ పరమర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**తెలంగాణ వీణ/ఉప్పల్:** రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ చిలక నగర్ డివిజన్ కి చెందిన రిటైర్డ్ సీఐ లక్ష్మి నారాయణను వారి ఇంటికి వెళ్ళి పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజ్ కుమార్ , మాస శేకర్,డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మేడారం ఆలయ కమటీ అధ్యక్షుడిగా అర్రేం లచ్చు పటేల్



**తెలంగాణ వీణ/ములుగు ప్రతినిధి:** మేడారం మహా జాతరకు ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామానికి చెందిన అర్రెమ్ లచ్చు పటేల్ ని నియమించారు.లచ్చు పటేల్ మాట్లాడుతూ నన్ను ఈ మహా జాతరకు నియమించినందుకు గాను భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూస్తానని నా మీద ఉంచిన నమ్మకాన్ని రాష్ట్ర మంత్రి సీతక్కకు దేవదాయ శాఖ మంత్రి శాఖ మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు.నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటానని ఆయన అన్నారు.

## రామవరం కాంప్లెక్స్ పరిధిలోని విద్యార్థులకు ప్రత్యేక ప్రతిభాపాటవ పరీక్ష



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రామవరం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోగల ప్రాథమిక స్థాయి పాఠశాలల విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహించనున్నట్లు కాంప్లెక్స్ నోడల్ అధికారి డాక్టర్ దయాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి విద్యార్థులకు పాఠశాల స్థాయిలో ప్రత్యేక పరీక్ష తదుపరి 1, 2 స్థానాలు సాధించిన విద్యార్థులకు కాంప్లెక్స్ తో స్థాయిలో పరీక్ష నిర్వహించబడి ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహంగా బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆయా గురుకులాలు ఇతర ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో ప్రవేశ పరీక్షలకు ఈ పరీక్షలు మాదిరిగా ఉపయోగంగా ఉంటాయని తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఓయూ విద్యార్థులు



**తెలంగాణ వీణ/ఓయూ:** సీఎం రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఓయూ విద్యార్థులు బాల్క సుమన్ కేటీఆర్ బానిస అంటూ మండిపడ్డ విద్యార్థులు కోట శ్రీనివాస్ ఉస్మానియా విద్యార్థి ఉద్యమ నాయకులు టీపీసీసీ కార్యనిర్వాహక సభ్యులు ప్రచార కమిటీ అధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ముందు (కేటీఆర్) దిష్టిబొమ్మ దహనం.. ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు ఓడించిన వారికి బుద్ధి రాలేదు అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో రెచ్చిపోయారుఅదే అహంకారంతో మళ్ళీ మాట్లాడుతున్నారుఅహంకారాన్ని సహించలేకనే ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెప్పారు బి ఆర్ ఎస్ అవినీతిపై చర్చను పక్కదారి పట్టించడానికే సీఎం రేవంత్ అన్నపై అనుచిత వాక్యాలు చేయించిన కేటీఆర్తమ వైఖరిని మార్చుకోక బానిస కుక్కలతో మొరిగిస్తే కేటీఆర్ కు ఓయూ విద్యార్థులుగా తగిన గుణపాఠం చెప్తాం.

# బాల్క సుమన్‌ను బట్టలూడదీసి కొడతాం

**- తెలంగాణకు “బూతు” నేర్పిన నేత కేసీఆర్**

**- భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం**

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** ప్రజా పాలన పేరుతో రాష్ట్ర ప్రజలకు ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను కనిపిస్తే బట్టలూడదీసి కొడతామని టీపీసీసీ ఏ బ్లాక్ ప్రెసిడెంట్, ఎస్సి సెల్ కన్వీనర్ జెబి శౌరి హెచ్చరించారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పట్టణంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ ఏ బ్లాక్ ప్రెసిడెంట్, ఎస్సి సెల్ కన్వీనర్ జెబి శౌరి ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, కొత్తగూడెం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, కొత్తగూడెం నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ గడ్డం రాజశేఖర్, గరీబ్ పేట ఎంపీటీసీ కసానబోయిన భద్రం ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ లు బాల్క సుమన్ చిత్రపటానికి చెప్పుల దండ వేసి ఊరేగించి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతను బాల్క సుమన్ కాదు “బాడకవ్” సుమన్ అంటూ తీవ్రంగా గద్దించారు. బాల్క సుమన్ ఏం చేసి ఎమ్మెల్యే ఎంపీ అయ్యాడో ఎలా అక్రమ ఆస్తులు సంపాదించాడో అందరికి తెలుసన్నారు. తెలంగాణకు బూతు మాటలు, పదాలు నేర్పించిన ఘనత కేసీఆర్ కె దక్కుతుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ ఒక్కడే తెచ్చినట్టు దొరల గడికి చెప్పులు మోస్తున్న బాల్క సుమన్



ముందు నిజమైన ఉద్యమకారులు 1200 మంది ప్రాణాలర్పిస్తే కనిపించట్లేదా అని ప్రశ్నించారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు హరీష్ రావు కవిత కేటీఆర్ జోగినిపల్లి సంతోష్ తదితరులను ఉద్యమకారుల హోదాలో అధికారం కట్టబెట్టి తెలంగాణ ప్రజల సొత్తును దోచుకున్న దొంగలు కారా అని ప్రశ్నించారు. పదో తరగతి పరీక్ష పేపర్లు కూడా అమ్ముకున్న దరిద్రులు టిఆర్ఎస్ నాయకులు కాదా అని ఘాటుగా విమర్శించారు. నిరుద్యోగుల పొట్ట కొట్టి పేపర్ లీకేజీ చేసిన ఘనులు కేటీఆర్ కవిత అని అన్నారు. ప్రజలకు మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎవరికి కలవకుండా నిత్యం ఫామ్ హౌస్ లో కాలక్షేపం చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన కేసీఆర్ అంటూ తీవ్ర పదజాలంతో దూషించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కూడా కాకుండానే బావ బామ్మర్దులు హరీష్ రావు కేటీఆర్ లు తమ అక్కసు ప్రభుత్వంపై వెళ్లబోసుకుంటున్నారని అన్నారు. బావబామ్మర్దులకు సిగ్గు లజ్జ లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంపై నిత్యం తప్పుడు ప్రచారం చేయడమే వీరి పని అయిందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ ధర్నా చౌక్ ను ఎత్తివేసిన ఉన్మాది కేసీఆర్ అని అన్నారు. ఇది బాల్క సుమన్ కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బాల్క సుమన్ తెలంగాణలో బయటికి వస్తే బట్టలు ఊడదీసి కొడతామని తీవ్రంగా హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక తెలంగాణలో ప్రజలకు, ఉద్యోగులకు, కర్షకులకు కార్మికులకు అందరికీ స్వేచ్ఛ లభించిందన్నారు. దొరల గడికి ఊడిగం చేస్తూ వారు పెట్టిన ఎంగిలి కూడు తిని అడ్డంగా బలిసిన బాల్క సుమన్ ఒకసారి తన మొఖం అద్దంలో చూసుకోవాలని ఎద్దేవా చేశారు. బాల్క సుమన్ ను తెలంగాణలో తరిమికొడతామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణకు ఒకటవ తారీకు ఉద్యోగస్తులకు జీతాలు వస్తున్నాయని అన్నారు. ప్రభుత్వంలో ప్రజాయుద్ధం ఒక గద్దర్ ఆనాటి ప్రగతి భవన్ (దొరల గడి) ముందు మూడు గంటలు పాటు నిరీక్షించిన దొర అపాయింట్మెంట్ మాత్రం ఇవ్వలేదు తెలంగాణ యుద్ధనౌక గద్దర్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకమైన పాత్ర పోషించిన విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలిసిందే అలాంటి యుద్ధ నౌకకి జరిగిన అవమానాన్ని కనపడలేద బాడ్కో సుమన్ దళితుడివి కాదు దళితుడివి గత పది సంవత్సరాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యుల సంకనాకిన బాల్క సుమన్ జర భద్రంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెగడ బిక్షపతి, గాండ్ల సురేష్, ఉస్మాన్ అలీ, లాల్ సింగ్ నాయక్, పీరెల్లి భద్రం, వినయ్, జయ ప్రకాష్, సాయి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డిదారిన ల్యాబ్ అటెండర్ పోస్టులు

**- సింగరేణి ఉమెన్స్ కాలేజీలో అవినీతి అక్రమాలు**

**- విచారణ జరపాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ డిమాండ్**

తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో: సింగరేణి ఉమెన్స్ జూనియర్ కాలేజీలో ల్యాబ్ అటెండర్ పోస్టులలో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ఉమెన్స్ జూనియర్ కాలేజీలో గత నెలలో ల్యాబ్ అటెండర్ రెండు పోస్టులను ఎటువంటి పేపర్ నోటిఫికేషన్ లేకుండా నోటీస్ బోర్డ్ ల మీద నోటిఫికేషన్ అంటించి అక్రమ పద్ధతిలో సింగరేణి ఎడ్యుకేషన్ కరస్పాండెంట్ నికోలస్ ఇంట్లో పనిచేసే పనిమనిషి సొంత చెల్లెలిని అక్రమ పద్ధతుల్లో ఉద్యోగంలోకి తీసుకున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఇంకొక మగ వ్యక్తిని అక్రమ పద్ధతిలో తీసుకున్నారని సింగరేణి ఉమెన్స్ జూనియర్ కాలేజీలో మగ వ్యక్తులు పనిచే యాలంటే 45 సంవత్సరాలు దాటిన వ్యక్తుల్ని మాత్రమే ఉద్యో గంలోకి తీసుకోవాలని నిబంధన ఉందన్నారు.



అది పెర్మనెంట్ అయినా కాంట్రాక్ట్ అయిన అడహాక్ బేస్ అయినా ఎటువంటి పోస్టులు అయినా 45 సంవత్సరాలు దాటిన వారిని మాత్రమే తీసుకోవాలని నిబంధనలు చెబుతున్నాయని పేర్కొన్నారు. నిబం ధనలను తుంగలోకి తొక్కి సింగరేణి ఎడ్యుకేషన్ కరస్పాండెంట్ నికోలస్ అక్రమ పద్ధతుల్లో ఇద్దరు ల్యాబ్ అసిస్టెంట్లను తీసుకోవడం జరిగిందని వెంటనే నోటిఫికేషన్ రద్దు చేయాలని వారిని ఉద్యోగంలో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఇలా అక్రమ పద్ధతులలో రెండు నెలలు మూడు నెలలు అని ఉద్యో గంలోకి తీసుకొని తరువాత వాళ్ళను అక్రమ పద్ధతుల్లో కాంట్రాక్టు చేస్తున్నారని ఇదంతా ఒక పక్కా ప్లాన్ ప్రకారం అక్కడ ప్రిన్సిపాల్ సింగరేణి ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కుమ్మక్కై నిరుద్యోగుల జీవితా లతో సింగరేణి ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారు ఆడుకుంటున్నారని మండిపడ్డారు. ఇలా అక్రమ పద్ధతుల్లో ఉద్యోగాల్లోకి తీసుకు ంటున్న సింగరేణి ఎడ్యుకేషన్ కరస్పాండెంట్ నికోలస్ ను ఆ బాధ్య తల నుంచి తొలగించాలని లేకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని కోటా శివశంకర్ హెచ్చరించారు.

# ములుగు జిల్లాను సమ్మక్క - సారక్క పేరు నామకరణం చేయాలి

**- పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావుకు కరపత్రం అందజేసిన తుడుం దెబ్బ ఆదివాసి హక్కుల పోరాట సమితి**

**తెలంగాణ వీణ/ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారక్క సన్నిధిలో ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క నామకరణం ఏర్పరచాలని కోరుతూ కరపత్రాన్ని పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు తుడుం దెబ్బ ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించినారు ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ అధ్యక్షతన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ గారు మాట్లాడుతూ ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క నామకరణం చేయాలని ఇది న్యాయమైన డిమాండ్ అని వారు అన్నారు గత ప్రభుత్వం గద్వేల్ కు జోగులాంబ అని సిరిసిల్లకు వేములవాడ రాజన్న అని భువనగిరికి యాదాద్రి అని కొత్తగూడెంకు భద్రాద్రి అని భూపాలపల్లి బొందల గడ్డ కు తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ పేరు ఈ విధంగా దేవతల పేర్లు మహనీయుల పేర్లు పెట్టిన కేసీఆర్ ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క నామకరణం మరిచిపోయారు ఇది కొట్లాడి తెచ్చుకున్న ములుగు జిల్లా ఉద్యమ పోరాట ఫలితమే ములుగు జిల్లా 23వ తేదీన రేవంత్ రెడ్డి సమ్మక్క సారక్క సన్నిధికి వస్తున్న సందర్భంగా ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క సన్నిధిలోనే ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క నామకరణం చేయాలని వారు కోరారు భారత్ జూడో యాత్రలో భాగంగా రేవంత్ రెడ్డి సమ్మక్క సారక్క సన్నిధి నుండి ఫిబ్రవరి 6 నుండి 2023లో పాదయాత్ర చేసినారు అప్పుడు మేము అధికారం లోనికి వస్తే ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క నామకరణం చేస్తామని హామీ ఇచ్చినారని వారు అన్నారు ఇచ్చిన హామీని అమలు చేయాలని వారు కోరారు ఈ కరపత్రావిష్కరణలో నాయకులు తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్



ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర నాయకులు నంగారభేరి రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ సింగ్ శ్రీనన్న నవీన్ వేణు తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి చింత కృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కబ్బాక శ్రవణ్ ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోదేం కృష్ణ ప్రసాద్ చంద మహేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాతీయ కన్వీర్ పి రత్నం తదితరుల ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరణ చేయడం జరిగింది.

## కొత్తగూడెం అభివృద్ధికి చిరు వ్యాపారులు ఫోకస్

**- సౌకర్యాలపై ఎమ్మెల్యే కలెక్టర్కు వినతిపత్రం**

**- కనీస వసతుల కల్పనకు హామీల పర్వం**

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**కొత్తగూడెం పట్టణ అభివృద్ధికై స్థానిక చిరు వ్యాపారులు నడుంబిగించారు. కొత్తగూడెం పట్టణంలో కనీస సౌకర్యాలతో పాటు ప్రజలకు అవసరమయ్యే అభివృద్ధి పనులను చేపట్టాలని చిరు వ్యాపారులు కంకణం కట్టుకొని అధికారులకు వినతి పత్రాలు ఇస్తూ వారికి అభివృద్ధి గురించి సూచనలను చేస్తున్నారు. గతంలో కూడా చిరు వ్యాపారులు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు అధికారులకు ప్రజల సదుపాయాల గురించి వినతి పత్రాలు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మంగళవారం కొత్తగూడెం చిరు వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణ అభివృద్ధి కోసం ప్రయత్నంలో భాగంగా కొత్తగూడెం



ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలని మర్యాదపూర్వకంగా కలిసి అభివృద్ధికై విన్నవించారు. వినతిపత్రం ఇచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మన ఊరు అభివృద్ధికి తప్పకుండా ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులతో మాట్లాడి వ్యాపారులకు అన్ని సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెంలో వ్యాపారస్తులు ఈ విధముగా ఊరు ప్రయోజనాల కోసం, చిరు వ్యాపారస్తుల ప్రయోజనాల కోసం కృషి చేయడం హర్ష నియమన్నారు. కలెక్టర్ డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులతో సింగరేణి అధికారులతో మాట్లాడి తప్పకుండా కొత్తగూడెం పట్టణ అభివృద్ధికి తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారాలు పాల్గొన్నారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
బుధవారం 7 ఫిబ్రవరి 2024







## వైభవంగా పాకిస్థాన్ మాజీ కెప్టెన్ పెండ్లి.. ఫొటోలు వైరల్




పాకిస్థాన్ క్రికెట్‌లో పెండ్లి బాజాలు మోగుతూనే ఉన్నాయి. ఈ మధ్యే మాజీ ఆల్‌రౌండర్ షోయబ్ మాలిక్ మూడో వివాహంతో వార్తల్లో నిలవగా.. తాజాగా మహిళల జట్టు మాజీ కెప్టెన్ జవేరియా ఖాన్ ) పెండ్లి చేసుకుంది. ఆదివారం కరాచీలో కుటుంబసభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో జవేరియా, వకాస్‌ల వివాహం వైభవంగా జరిగింది.జవేరియా నిఖాకు మాజీ కెప్టెన్ సనా మిర్, అయేషా జాఫర్ హాజరయ్యారు. తన పెండ్లి పెండ్లి వేడుక ఫొటోలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. ఆల్‌రౌండర్ అయిన జవేరియా 2008లో శ్రీలంకపై వన్డేల్లో అరంగేట్రం చేసింది. పదేండ్ల సుదీర్ఘ కెరీర్‌లో 116 వన్డేలు, 112 టీ20లు ఆడింది.

# నవరత్నాలు.. తొమ్మిదోసారి ఫైనల్ చేరిన భారత్

- సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై జయకేతనం
- సచిన్, ఉదయ్ అసమాన పోరాటం
- అండర్-19 ప్రపంచకప్

**బెనోని (దక్షిణాఫ్రికా):** యువ ఆటగాళ్లు సమిష్టిగా కదంతొక్కడంతో.. అండర్-19 ప్రపంచకప్‌లో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన యంగ్‌ఇండియా.. ఈ టోర్నీలో ఓటమి ఎరగకుండా తుదిపోరుకు చేరింది. మంగళవారం ఉత్కంఠభరితంగా సాగిన సెమీఫైనల్లో యంగ్ ఇండియా 2 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తుచేసింది. ఈ మెగాటోర్నీలో భారత జట్టు తుదిపోరుకు అర్హత సాధించడం ఇది తొమ్మిదోసారి కాగా.. వరుసగా ఐదోసారి. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 244 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రిటోరియస్ (76బీ 6 ఫోర్లు, 3 సిక్సర్లు), రిచర్డ్ (64బీ 4 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధశతకాలతో రాణించారు.భారత బౌలర్లలో రాజ్ లింబాని 3, ముషీర్ ఖాన్ రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్యఛేదనలో యంగ్‌ఇండియా 48.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 248 పరుగులు చేసింది. ఉదయ్ సహ్రాన్ (81బీ 6 ఫోర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా.. సచిన్ దాస్ (95 బంతుల్లో 96బీ 11 ఫోర్లు, ఒక సిక్సర్) తృటిలో శతకం చేజార్చుకున్నాడు. ఒక దశలో 32 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి.. ఇక ఇంటిబాట పట్టడం ఖాయమే అనుకుంటున్న దశలో ఈ ఇద్దరు గొప్ప సంయమనం చూపారు. క్రీజులో నిలదొక్కుకునేందుకు సమయం తీసుకున్న ఈ జోడీ.. ఆ తర్వాత సఫారీ బౌలర్లను దీటుగా ఎదుర్కొంది. ఉదయ్ క్రీజులో పాతుకుపోతే.. సచిన్ ఎడాపెడా బౌండ్రీలతో స్కోరు బోర్డును ఉరకలెత్తించాడు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 171 పరుగులు జోడించడంతో భారత్ మంచి స్థితికి చేరింది. చివర్లో కాస్త ఉత్కంఠ ఎదురైనా.. రాజ్ లింబాని (4 బంతుల్లో 13 నాటౌట్‌బీ ఒక ఫోర్, ఒక సిక్సర్) భారీ షాట్‌లతో మ్యాచ్‌ను ముగించాడు. సఫారీ బౌలర్లలో క్వెనా, ట్రిస్టన్ చెరో మూడు వికెట్లు పడగొట్టారు. గురువారం ఆస్ట్రేలియా, పాకిస్థాన్ మధ్య రెండో సెమీస్ జరగనుంది. సంక్షిప్త స్కోర్లు: దక్షిణాఫ్రికా: 50 ఓవర్లలో 244/7 (ప్రిటోరియస్ 76, రిచర్డ్ 64బీ రాజ్ 3/60, ముషీర్ 2/43),భారత్: 48.5 ఓవర్లలో 248/8 (సచిన్ 96, ఉదయ్ 81బీ క్వెనా 3/32, ట్రిస్టన్ 3/37).



## బజ్‌బాల్ ఒక అట్టర్‌ప్లాఫ్ ఫార్ములా..

# ఇంగ్లండ్‌పై మాజీ దిగ్గజం విమర్శలు



భారత పర్యటనలో భాగంగా వైజాగ్ వేదికగా సోమవారం ముగిసిన రెండో టెస్టులో నాలుగో ఇన్నింగ్స్‌లో 399 పరుగుల ఛేదనలో 292 పరుగులకే ఆలౌట్ అయి భారీ పరాభవాన్ని మూటగట్టుకుంది. గడిచిన రెండేండ్లుగా బజ్‌బాల్ ఆటతో స్వదేశంతో పాటు విదేశాల్లోనూ మెరుపులు మెరిపిస్తున్న ఆ జట్టు.. భారత్‌లో కూడా అదే దూకుడును ప్రదర్శిస్తున్నది. హైదరాబాద్ టెస్టులో అద్భుత ఆటతో నెగ్గిన ఆ జట్టు వైజాగ్‌లో మాత్రం ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయలేకపోయింది. విశాఖపట్నంలో బెన్ స్టోక్స్ సేన ఓటమితో ఇంగ్లండ్ దిగ్గజ ఆటగాడు జెఫ్రీ బాయ్‌కాట్.. ఇంగ్లీష్ టీమ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. బజ్‌బాల్ అనేది ఓ అట్టర్ ప్లాఫ్ అని ఇదే ఆటతీరుతో స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగిన యాషెస్ సిరీస్‌లో ఓడినా ఆ జట్టు గుణపాఠం నేర్చుకోలేదని బాయ్‌కాట్ ఘాటుగా స్పందించాడు. వైజాగ్ టెస్టు తర్వాత టెలిగ్రాఫ్‌కు రాసిన ఓ వ్యాసంలో బాయ్‌కాట్ స్పందిస్తూ 'హెడ్‌కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్, కెప్టెన్ బెన్ స్టోక్స్‌లు ఎప్పుడూ దూకుడు దూకుడు దూకుడు అని పరితపిస్తున్నారు. టెస్టులను జనరంజకం చేస్తున్నామని చెప్పుకుంటున్న వాళ్లు కొన్ని మ్యాచ్‌లు ఓడిపోయినా ఫర్వాలేదని అంటున్నారు. కానీ ఓడిపోతే కీర్తి ఎలా వస్తుంది..? బజ్‌బాల్ ఆటతీరు గొప్ప ఎంటర్‌టైనరే కావొచ్చు. కానీ అన్ని సందర్భాల్లో అదే ఆట కుదరదు. ఇవాళ ఇంగ్లండ్ మ్యాచ్‌ను వదిలేసింది. బజ్‌బాల్ ఒక ఫెయిల్యూర్ అని మరోసారి నిరూపితమైంది..'అని పేర్కొన్నాడు. గతేడాది యాషెస్ సందర్భంగా బాయ్‌కాట్ ఇంగ్లండ్ టీమ్‌పై ఇవే తరహా వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. బజ్‌బాల్ ఆటతీరుపై ఆయన మొదట్నుంచీ విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు.

# తెలంగాణ పసిడి జోరు

- ఖేలో ఇండియా వింటర్ గేమ్స్

**హైదరాబాద్, ఆట ప్రతినిధి:** లధాక్ (జమ్ము కశ్మీర్) వేదికగా జరుగుతున్న 4వ ఖేలో ఇండియా వింటర్ గేమ్స్‌లో తెలంగాణ పతక జోరు కొనసాగుతున్నది. మంగళవారం జరిగిన బాలికల అండర్-17 ఐస్ స్కేటింగ్ 300మీ, 500మీటర్ల విభాగాల్లో నయన శ్రీ తాల్లూరి రెండు స్వర్ణ పతకాలతో మెరిసింది. మరోవైపు బాలుర 500మీటర్ల ఐస్ స్కేటింగ్ కేటగిరీలో ప్రణవ్ మాధవ్ స్వర్ణంతో పాటు రజతం సొంతం చేసుకున్నాడు. జాతీయ ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు అమితాబ్ శర్మ..తెలంగాణ స్కేటర్లను ప్రత్యేకంగా అభినందించారు.




# వెయ్యో వన్డేలో విండీస్‌ను చిత్తు చేసిన ఆసీస్.. రికార్డు విజయం



సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను కంగారూలు 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేశారు. రెండో వన్డేలో కాస్త ప్రతిఘటించినా కరేబియన్ జట్టు మూడో వన్డేలో మాత్రం పూర్తిగా తేలిపోయింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో విఫలమై కాన్‌బెర్రా వేదికగా ముగిసిన మూడో వన్డేలో ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. ఈ విజయం ద్వారా ఆస్ట్రేలియా రికార్డుల హోరెత్తించింది. విండీస్ నిర్దేశించిన 87 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్.. 6.5 ఓవర్లలోనే దంచికొట్టింది. ఆసీస్‌కు బంతులపరంగా ఇదే అతిపెద్ద విజయం.ఆసీస్‌కు వన్డేలలో ఇది వెయ్యో మ్యాచ్ కాగా.. చరిత్రాత్మక వన్డేలో ఆ జట్టు భారీ తేడాతో గెలిచింది. 41 బంతుల్లోనే విజయాన్ని పూర్తిచేయడంతో ఆసీస్ 259 బంతులు మిగిలుండగానే గెలిచింది. ఆస్ట్రేలియాకు బంతులపరంగా ఇదే అతిపెద్ద విజయం. ఓవరాల్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో అతి స్వల్ప బంతులలో గెలిచిన జట్లలో ఆసీస్ ఆరోవది కావడం గమనర్హాం. ఈ జాబితాలో ఇంగ్లండ్ ప్రథమ స్థానంలో ఉంది.కెనడాపై జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్.. 277 బంతులు మిగిలుండగా (60 ఓవర్ల మ్యాచ్-1979లో) గెలుపొందగా తర్వాత శ్రీలంక.. జింబాబ్వేపై 274 బంతులు ఉండగా విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ జాబితాలో నేపాల్ (యూఎస్ఎపై 268 బంతులు), న్యూజిలాండ్ (బంగ్లాదేశ్‌పై 264 బంతులు), భారత్ (శ్రీలంకపై 263 బంతులు) తర్వాత ఆసీస్ ఆరో స్థానంలో నిలిచింది.

## గుజరాత్ జెయింట్స్‌కు కొత్త హెడ్‌కోచ్..



మరికొద్ది రోజుల్లో ఢిల్లీ, బెంగళూరు వేదికలుగా జరగబోయే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) రెండో సీజన్‌లో ప్రముఖ వ్యాపారవేత్త గౌతం అదానీ ఆధ్వర్యంలోని గుజరాత్ జెయింట్స్ జట్టు కొత్త హెడ్‌కోచ్‌తో బరిలోకి దిగబోతోంది. ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మైఖేల్ క్లింగర్‌కు ఆ జట్టు హెడ్‌కోచ్ బాధ్యతలు అప్పజెప్పింది. గత సీజన్‌లో గుజరాత్ జెయింట్స్‌కు రేచల్ హేన్స్ హెడ్‌కోచ్‌గా వ్యవహరించింది. కానీ గత సీజన్‌లో ఆ జట్టు దారుణ వైఫల్యాలతో పాయింట్లపట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచిన విషయం విదితమే.ఆస్ట్రేలియా జాతీయ జట్టు తరఫున అవకాశాలు దక్కించుకోకపోయినా దేశవాళీ క్రికెట్‌లో మాత్రం పరుగుల వరద పారించాడు. 182 ఫస్ట్ క్లాస్ గేమ్స్‌లో క్లింగర్.. 11,320 పరుగులు చేశాడు. లిస్ట్ ఏ క్రికెట్‌లో 7,449 పరుగులు చేయగా, టీ20 కెరీర్‌లో 5,960 రన్స్ చేశాడు. జాతీయ జట్టు తరఫున అవకాశాలు దక్కించుకోలేకపోయిన క్లింగర్.. ఆసీస్ తరఫున మూడు టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు.

## ఒలిపింక్ విజేతకు ఊహించని షాక్.. తొలి మ్యాచ్‌లోనే అనర్హతకు గురైన లొవ్లీనా

బల్గేరియాలో జరుగుతున్న 75వ స్ట్రాండ్‌జా మెమోరియల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో భారత స్టార్ బాక్సర్ లొవ్లీనా బొర్గొహైన్‌కు ఊహించని షాక్ తగిలింది. ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లోనే ఆమె అనర్హతకు గురైంది. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకంతో మెరిసిన లొవ్లీనా 75 కిలోల విభాగంలో ఐర్లాండ్‌కు చెందిన ఒ రూర్కే అఫీతో పోటీ పడింది. అయితే.. అదనపు గ్రిప్పింగ్ ఉపయోగించినందుకు మూడోసారి వార్నింగ్ ఇచ్చిన రిఫరీలు చివరకు మూడో రౌండ్‌లో ఆమెను డిస్క్వాలిఫై చేశారు.ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తుపై కన్నేసిన లొవ్లీనా మొదటి రెండు రౌండ్లలో 3-2తో ఆధిక్యంలో ఉంది. అయితే.. ఆ తర్వాత ఐర్లాండ్ బాక్సర్ రూర్కే పంచ్‌లతో భారత బాక్సర్‌పై విరుచుకుపడింది. ఆమెను నిలువరించేందుకు లొవ్లీనా గట్టిగానే ప్రయత్నించింది. బౌట్ ఆసాంతం రూర్కేపై పంచ్‌లు కురిపించింది.



# సందీప్ వంగా మూవీల్లో నటించనన్న బాలీవుడ్ స్టార్ హీరోయిన్



'యానిమల్' డైరెక్టర్ సందీప్ వంగాకు హీరోయిన్ కంగనా రనౌట్ గట్టి ఝలక్ ఇచ్చింది. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ వంటి బ్లాక్ బస్టర్లు తీసిన సందీప్ వంగా మూవీలో చేరాలని హీరోహీరోయిన్లు అందరూ క్యూ కడుతుంటే, కంగనా మాత్రం దయచేసి తనకు ఎలాంటి పాత్ర ఇవ్వవద్దని చెప్పింది. ఇటీవల సందీప్ వంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కంగనాతో కలిసి పనిచేయాలని ఉందన్నాడు. దీనిపై కంగనా ట్వీట్ చేస్తూ, 'సమీక్ష, విమర్శ రెండూ ఒకటి కావు. ప్రతి కళనూ సమీక్షించి చర్చించవలసిందే. అది మామూలు విషయం. నా సమీక్ష పట్ల సందీప్ వంగా నవ్వుతూ స్పందించిన వైనం చాలా హుందాగా ఉంది.. అతని ప్రవర్తనలాగే. అందుకు ధన్యవాదాలు సర్. అయితే మీ సినిమాల్లో నాకు ఎలాంటి పాత్రలూ ఇవ్వకండి. ఒకవేళ ఇస్తే, మీ సినిమాల్లోని ఆల్ఫా మేల్ హీరోలంతా ఫెమినిస్టులు అయిపోతారు. మీ సినిమాలు కూడా ఫ్లాప్ అవుతాయి. కానీ మీరు బ్లాక్ బస్టర్లు ఇవ్వాలి. ఇండస్ట్రీకి మీరు కావాలి' అంటూ కంగనా ఎక్స్ లో కామెంట్ పోస్ట్ చేసింది. ఇది ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది.

# మరో హీరోయిన్ పెళ్లి చేసేసుకుంది!



మరో బాలీవుడ్ బ్యూటీ గుట్టుచప్పుడు కాకుండా పెళ్లి చేసేసుకుంది. ఆ ముద్దుగుమ్మ పేరు అస్మితా సూద్. ఎవరీ అస్మిత అనుకుంటున్నారా? తెలుగులో 'బమ్మిగాడి కథ'తో హీరోయిన్ గా పరిచయమైంది. ఆడు మగడ్రా బుజ్జీ, ఆ ఐదుగురు అనే మూవీల్లోనూ నటించింది. హిందీలో 'బత్తమీజ్ దిల్' మూవీలోనూ హీరోయిన్ గా నటించింది. మోడల్ గా కెరీర్ ప్రారంభించిన అస్మిత సినిమాల్లోకి ప్రవేశించినా, పెద్దగా ఆఫర్లు రాలేదు. కొన్ని తెలుగు, కన్నడ, తమిళ మూవీల్లో నటించింది. కొందరు కామన్ ఫ్రెండ్స్ ద్వారా పరిచయమైన వ్యాపారవేత్త సిద్ మెహతాతో ప్రేమలో పడింది. ఏడాదిన్నరగా ఇద్దరి మధ్యా ప్రేమాయణం నడుస్తోంది. ఇటీవల ఈ జంట ప్రేగ్ వెళ్లినప్పుడు అక్కడ సిద్ మెహతా ఓ ఖరీదైన ఉంగరాన్ని బహూకరించి, తన ప్రేమను వ్యక్తం చేశాడట. అంతే, అస్మిత కాదనకుండా ఒప్పేసుకుంది. నాలుగు రోజుల క్రితం గోవాలో సిద్-అస్మితల వివాహం జరిగింది. ఎవరికీ చెప్పకుండా స్నేహితులు, బంధువుల సమక్షంలో చేసుకున్న ఈ పెళ్లి తాలూకు ఫోటోలను తాజాగా విడుదల చేశారు.

# సల్మాన్ కొత్త లుక్ అదుర్స్!



కండలవీరుడు సల్మాన్ ఖాన్ మూడు దశాబ్దాలకు పైగా బాలీవుడ్ లో తిరుగులేని హీరోగా చెలామణీ అవుతున్నాడు. ప్రతి సినిమాకు తనను తాను అప్ గ్రేడ్ చేసుకుంటూ, అభిమానులను అలరిస్తున్నాడు. కెరీర్ మొదట్లో లవర్ బాయ్ లుక్ లో సినిమాలు చేసినా, ఆ తర్వాత కండలు పెంచి, వెండి తెరపై విలన్ల భరతం పడుతూ ప్రేక్షకులను కేరింతలు కొట్టించడం మొదలుపెట్టాడు. సల్మాన్ తాను నటించిన సినిమాలో కనీసం ఒక్క సీన్ లోనైనా చొక్కావిప్పి సిక్స్ పాక్ చూపించాల్సిందే. తాజాగా సల్మాన్ ఖాన్ లుక్స్ చూసిన అభిమానులు షాక్ తింటున్నారు. ముంబయిలోని తన గ్యాలక్సీ అపార్ట్ మెంటులో సల్మాన్ తీయించుకున్న కొన్ని ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల్లో సల్మాన్ ను చూసిన అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. ఖాకీ ప్యాంటు, నల్ల బనీనులో సూపర్ ఫిట్ గా కనిపిస్తున్నాడు. అన్నిటికీ మించి, అతను మరింతగా కండలు పెంచాడు. ఇలా సల్మాన్ ను ఇంతకుముందు చూడలేదనీ, బహుశా సల్మాన్ త్వరలో నటించబోయే సినిమా కోసం ఇలా కండలు పెంచి ఉంటాడని అభిమానులు భావిస్తున్నారు. ప్రస్తుతం టైగర్ 3 సక్సెస్ ను ఆస్వాదిస్తున్న సల్మాన్ త్వరలో విష్ణువర్ధన్ దర్శకత్వంలో 'ది బుల్' అనే మూవీలో నటిస్తాడని తెలుస్తోంది.


# విజయ్ బాటలో విశాల్.. త్వరలో రాజకీయ పార్టీ ప్రకటన..?

తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ రాజకీయ రంగ ప్రవేశం చేసిన విషయం తెలిసిందే. 'తమిళ వెట్రి కళగం' పేరిట పార్టీని ప్రకటించారు. అయితే తన పార్టీ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, అదేవిధంగా ఏ పార్టీకి మా పార్టీ మద్దతివ్వట్లేదని విజయ్ తెలిపాడు. ఈ నేపథ్యంలో విజయ్ బాటలోనే తాజాగా మరో హీరో తమిళనాడు రాజకీయాల్లోకి వస్తున్నారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. ప్రముఖ నటుడు విశాల్ త్వరలో పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారంటూ తమిళనాట టాక్ నడుస్తోంది. పార్టీ ఏర్పాటుకు విశాల్ సన్నాహాలు మొదలు పెట్టినట్లు సమాచారం. పార్టీ ఏర్పాటుకు గ్రౌండ్ వర్క్ సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. 2026 అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా రాజకీయ ఎంట్రీ ఉండబోతోందని జోరుగా ప్రచారం జరుగుతోంది. విశాల్ పొలిటికల్ ఎంట్రీపై త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తమిళనాట టాక్ వినిపిస్తోంది. అతి త్వరలోనే ఆయన తన పార్టీ పేరును కూడా ప్రకటించబోతున్నారని సమాచారం. కాగా, తమిళనాడు రాజకీయాలపై విశాల్ చాలా ఏళ్లుగా ఆసక్తిగా ఉన్నారు. గతంలో చెన్నై ఆర్కే నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు విశాల్ నామినేషన్ కూడా వేశారు. అయితే, కొన్ని కారణాల రీత్యా ఆ నామినేషన్ తిరస్కరణకు గురైంది. విశాల్ ప్రస్తుతం 'విశాల్ పీపుల్స్ హెల్త్ మూమెంట్' పేరుతో ప్రజలకు సేవ చేస్తున్న విషయం తెలిసిందే. చెన్నైలో వరదలు ఇతర విపత్తు సమయంలో ప్రజలను ఆదుకుంటున్నారు. అయితే, గతంలో ఓ



సారి విశాల్ మాట్లాడుతూ.. 'నేను రాజకీయాల్లోకి రావడం ఖాయం. అయితే నా రాజకీయ ప్రవేశం ఎప్పుడన్నది ఇప్పుడే చెప్పలేను. సమాజసేవ చేసేందుకే రాజకీయాల్లోకి అడుగు పెడతా' అని విశాల్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఆయన పొలిటికల్ ఎంట్రీ ఖాయంగా తెలుస్తోంది.

# గెట్ రెడీ.. గోపీచంద్ భీమా నుంచి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్



రామబాణం సినిమా తర్వాత టాలీవుడ్ హీరో గోపీచంద్ నటిస్తున్న తాజా చిత్రం భీమా. కన్నడ డైరెక్టర్‌తో ఏ హర్ష దర్శకత్వం వహిస్తున్నాడు. గోపీచంద్ 31గా తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్, ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు మ్యాచోస్టార్ యాక్షన్ పోస్టర్‌ను విడుదల చేయగా.. గోపీచంద్ పోలీసాఫీసర్‌గా స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తూ.. రౌడీలతో సవారి చేస్తున్నట్టుగా ఉన్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తోంది.

రామబాణం సినిమా తర్వాత టాలీవుడ్ హీరో గోపీచంద్ నటిస్తున్న తాజా చిత్రం భీమా. కన్నడ డైరెక్టర్‌తో ఏ హర్ష దర్శకత్వం వహిస్తున్నాడు. గోపీచంద్ 31గా తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్, ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు మ్యాచోస్టార్ యాక్షన్ పోస్టర్‌ను విడుదల చేయగా.. గోపీచంద్ పోలీసాఫీసర్‌గా స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తూ.. రౌడీలతో సవారి చేస్తున్నట్టుగా ఉన్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తోంది.

# మొయిద్దీన్ భాయ్‌గా రజినీకాంత్.. రిలీజైన లాల్ సలామ్ ట్రైలర్

చెన్నై: సూపర్‌స్టార్ రజినీకాంత్ నటించిన లాల్ సలామ్ చిత్రానికి చెందిన తమిళ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. విష్ణు విశాల్, విక్రాంత్ ఈ ఫిల్మ్‌లో హీరో పాత్రలను పోషిస్తున్నారు. తలైవా రజినీకాంత్ ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. రజినీ కూతురు ఐశ్వర్య రజినీకాంత్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేశారు. ఫిబ్రవరి 9వ తేదీన ఈ సినిమా థియేటర్లలో రిలీజ్ అవుతోంది. స్పోర్ట్స్ కథాంశంతో తీసిన ఈ చిత్రాన్ని వాస్తవానికి పొంగల్ పండుగకు రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల విడుదల వాయిదావేశారు.




రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
69 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్ని జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్ లు
91 90525 22626
91 98485 99616

email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written